అమృతాంజనమా
త్రామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 355 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 31-3-1959 Reg. No. M. 1118 6 పుటలు 7 పైసలు

భారత పార్లమెంటు హక్కులనుకాదనే అధికారం చైనాకు లేదు

లాసా నుంచి దలైలామా పరారీ: మార్గమధ్యంలో తీవ్ర అస్వస్థత

చంపకుండా పట్టుకోవాలని చైనా సేనలకు ఉత్తరువు

చైనాసైన్యంతోచేరాలని దలైలామా యత్నించగా ఎత్తుకొనిపోయారని పెకింగ్ ప్రకటన

కాలింపాంగ్, మార్చి 29: దలైలామా, తన మంత్రి వర్గంలో కలుగురు మంత్రులతో కలిసి, రాజధాని లాసా నుంచి తప్పించుకొని తూర్పువైపుగా పారిపోతున్నారని, మార్గమధ్యంలో దలైలామా ఒక కొండపైనుంచి జారిపడటం చేత తీవ్రవ్యాధిగ్రస్తుడైనారని వీరి ప్రయాణం వేగంగా సాగడంలేదని నిర్విరామంగా ఇక్కడికి అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తోంది

దలైలామాను పట్టుకొనడానికి వేలాది చైనా సైనికులు నైరుతి, తూర్పుదిశలుగా విస్తరించి వెళ్లుతున్నట్లు కూడా తెలిసింది

దలైలామా, చైనా సైనిక దళాలతో చేరిపోవటానికి రహస్యంగా మంత్రాంగం జరుపుతున్నట్లు తెలుసుకొని, విప్లవకారులు వీరిని ఎత్తుకొనిపోయారని కమ్యూనిస్టు చైనా నేటి కాత్రి ప్రకటించింది

చైనా ప్రభుత్వం రద్దుచేసిన కంపాతి తిరుగుబాటుదారుల అజమాయిషీలో ఉన్న ప్రాంతం గుండా దలైలామా బృందం ప్రయాణం సాగిస్తున్నది పశ్చిమపుమార్గం పూర్తిగా మూసివేయబడ్డట్లు తెలియటంవల్ల వీరు తూర్పు దిశగా తరలినున్నట్లు వార్తలు వస్తున్నాయి. దలైలామా, ఒకకొండ మీదినుంచి పడి వ్యాధిగ్రస్తులు కావటంవల్ల వీరు వేగంగా ముందుకు సాగిపోలేకుండా వున్నారు. వీరు కొండమీదినుంచిపడినవిధంగా పడ్డదీ తెలియటంలేదు

దలైలామాను పట్టుకోవటం కోసం వేలకొలది చైనా సైనికులు నైఋతి, తూర్పు ప్రాంతాలను గాలించివేసినట్లు కూడ వార్తలు తెలుపుతున్నవి

విప్లవ దళాల సేనాని గొంపోశాక్షీ, తన ప్రధాన కార్యాలయాన్ని సెల కొల్పుకున్న లాగ్లియర్ జోంగ్, కామ ప్రాంతాల్లో తీవ్ర పోరాటం జరుగుతున్నదని అక్కడినుంచి అందిన సమాచారాన్ని బట్టి తెలియవచ్చింది

దలైలామాను, చైనీయులు అదారి పడకుండా తప్పించటానికి యీ పోరాటం ఆకస్మికంగా యిండదని జాగ్రత్తలతోనే ప్రయాణంచేసి యీ బృందాన్ని దక్షిణపు మార్గంకు చేర్చిన విప్లవదళాలు, చైనా సైనిక ప్యూహాన్ని భేదించి, భారతదేశంలోగాని, నేపాల్‌లోగానీ ప్రవేశించటం అసాధ్యమని గుర్తించి, వీరిని తూర్పు దిశగా తీసుకొని వెళ్లారు.

నేపాల్, సిక్కిమ్, భూటాన్, భారతదేశాలతోగల టిబెట్ సరిహద్దుల పొడుగునా, చైనావారు సైన్యాన్ని నిలిపి, సరిహద్దులు దాటేవారిని కాల్చివేయవలసిందిగా ఆదేశించారు.

దలైలామాను చంపవద్దని చైనా సైన్యాలకు ఆదేశం

దలైలామాను మాత్రం ఏపరిస్థితులలోను చంపవద్దనీ, అయితే ఆయనను పట్టుకోటానికి సమస్తదళాలు తీసుకోవాలనీ చైనా అధికారులు, తమ సైన్యానికి ఉత్తరువు లిచ్చారు.

టిబెట్‌కు బయటి ప్రపంచానికి ముఖ్య కడిచే ఉత్తర ప్రత్యుత్తరాలపై చైనావారు తీవ్ర నిబంధనలు అమలు జరుపుతున్నారు. టిబెట్‌నుంచి బయటికి వెళ్ళే కంటివార్తలలో 'మేము సురక్షితంగానే ఉన్నాము' అనే మాత్రమూడు ముక్కలను మాత్రం అనుమతిస్తున్నారు.

లాసాలో ప్రశాంతి

కాలింపాంగ్, మార్చి 29 లాసాలోను, అట్టుపట్టూ గూడా టిబెట్ విప్లవకారులకు, చైనా సైన్యాలకు ముఖ్య జరుగుతున్న పోరాటం సద్దుమణిగి, యిప్పుడు అంతా ప్రశాంతంగా ఉన్నట్లు యిక్కడికి అందిన కథనాలనుబట్టి తెలియ వచ్చింది

విధులన్నీ నిర్నిమిత్తంగా ఉన్నాయి కర్యూఫ్యూ పడలించినప్పుడు మాత్రం స్త్రీలు, పిల్లలు, కావలసిన వస్తువులు కొనుక్కొటానికి బయటికి వస్తున్నారు.

బౌద్ధారామాలో జరిగిన పోరాటం వివరాలు

కీరా, డ్రుపెంగ్ అనే రెండు పెద్ద బౌద్ధారామాల్లో యిటీవల జరిగిన పోరాటాన్ని గురించిన అనేక వివరాలను యీ వార్తలు బయటపెట్టాయి వీటిలో 18 వేలమంది జనాభా కలిగిన పురం ఉంటున్నారు ఇందులో ఒకటి నగర నివాసాల్లోను, రెండవది లాసాకు ఆరు మైళ్ల దూరంలోను ఉన్నవి. ఈ ఆరామాలలోని విప్లవకారులు, చైనా సైన్యాలకు పొరాక్రాంతులు కావటానికి నిరాకరించేసరికి, తుపాకులు, బాంబులు ఒక్కసారిగా వీటిమీద టపటప గుండ్లవర్షం కురిపించాయి తరువాత చైనా సైన్యాలు ఒక్కపెట్టున లోపలికి తోరుకుడి, అందులోని వారి నందరినీ లాంగదీశారు వీరి నిట్లా లోబరుచుకోటానికి యీ సైనికులు గాదిగడ వచ్చింది

పిమ్మట జేలాది యీ విప్లవకారులను లాసానుంచి బయటకు నడిపించారు ఎనిమిదిమేలుమంది నిర్బంధ శిబిరాల్లో పెట్టారు కీరా ఆరామం యిప్పుడు శిథిలావస్థలో చిందరవందరగా పడి ఉన్నది డ్రుపంగ్‌గూడా తీవ్ర నష్టానికి గురిఅయింది.

చైనావారికి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి బాలాబరకు స్వాధీనం అయిందీ. కాటుకాంబులు, మందుగుండు సామాగ్రి నిలిపివేసి పెట్టిన ఆనేకం యీ ఆరామాల్లో దొరికాయి ఆరు మోటారుసైకిళ్ళు కూడా పట్టుపడ్డాయి

వాషింగ్టన్, మార్చి 28 చైనా

(4 వ పేజీ చూడుడు)

దురాక్రమణ నిషేధం

రష్యా ప్రతిపాదన

మాస్కో, మార్చి 29 దురాక్రమణకు తావుకొనకుండా ఉండడానికి అంగీకరిస్తూ ఉత్తర అట్లాంటిక్ సంధి, వార్సా సంధి సంస్థల సభ్య దేశాలు ఒండొంటితో సంధి జరుపుకోవాలని సోవియెట్ ప్రభుత్వం తిరిగి ప్రతిపాదించినదని సోవియెట్ వార్తా సంస్థ 'టాస్' నేడు ప్రకటించినది

ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థ మంత్రిమండలి వాషింగ్టన్‌లో ఏప్రిల్ 2 నుంచి 4 వ తేదీవరకు సమావేశం జరుపనున్నది ఈ సందర్భంలో చేసిన ప్రకటనలో సోవియెట్ ప్రభుత్వం పై విధంగా ప్రతిపాదించినది

సోవియెట్ ప్రభుత్వం ఇంకా ఇలా సూచించినది "ఈవిధంగా దురాక్రమణకు తావుకొనకుండా ఉండడానికి సంధి జరుపుకొంటే ఆయా దేశాలమధ్య స్నేహసంబంధాలు బలపడి, ఒండొంటిని నమ్మడానికి తగిన వాతావరణం నెలకొంటుంది"

మధ్య యూరోపులో అణ్వస్త్రాలు లేకుండా ప్రాంతం ఏర్పాటు చేయడానికి పోలెండు చేసిన ప్రతిపాదన అంగీకరించమని కూడా సోవియెట్ ప్రభుత్వం అట్లాంటిక్ సంధికాల్యాలకు విజ్ఞప్తిచేసినది

పెకింగ్ ప్రభుత్వ విమర్శలకు నెహ్రూ సమాధానం

కాలింపాంగ్ టిబెట్ విప్లవ కేంద్రంకాదని స్పష్టీకరణ

సరిహద్దున చైనాసేనల సమీకరణ సంగతి తనకు తెలియదని ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, మార్చి 30: భారత టిబెట్ సరిహద్దువద్ద చైనా సైన్యాన్ని సమీకరించిన విషయం తనకు తెలియదని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో తెలియజేశారు. ఒక ప్రతిపక్ష సభ్యుడు కొన్ని పత్రికా వార్తలను ప్రసావించి చైనా సైన్యాలను సమీకరించిందని తెలుపగా, ప్రధాని పై విధంగా చెప్పారు.

టిబెట్‌లో చెలరేగిన విప్లవానికి కాలింపాంగ్‌నుంచి ఆదేశాలు వెళ్తున్నాయన్న చైనా ప్రభుత్వ ప్రకటనను వీరు ఖండించారు.

కొద్దిరోజులనుంచి-ఒక సంవత్సరం గూడా అయినే-కావచ్చు యీ విషయంలో చైనావారినుంచి ఏవిధమైన ఫిర్యాదులు రావటంలేదని ప్రధాని అన్నారు.

లోకసభలో టిబెట్ వ్యవహారాలను గురించి జరిగినచర్చలపై చైనా ప్రభుత్వం విమర్శకు సమాధానం చెపుతూ శ్రీ నెహ్రూ యింకా యీ విధంగా తెలిపారు

"ఏదైనా ఒక అంశాన్ని గురించి చర్చించే విషయంలో, భారత పార్లమెంటు హక్కులకు పరిమితంచేసే అధికారం చేయలుకుగాని, విదేశీయులకుగాని — వారెంతటివారైనా సరే— లేదు అని అందుకు—' మీ హక్కులు సంబంధించినవారందరికీ స్పష్టంగా చెపుతున్నాను

"ఎల్లప్పుడూ నికరంగాను, 'దీనివల్ల కలిగే పరిణామాలు లేమిటి?' అనే యోచనతోను ఆ హక్కును వినియోగించుకోవలసినది"

ఈ విప్లవం చెలరేగేముందు దలైలామా, టిబెట్‌లోని చైనా సైనిక గవర్నర్‌కు వ్రాసినట్లు చెపుతున్న లేఖలను ప్రసావించి, వాటిని ఏపరిస్థితులలో వ్రాసిందీ, అసలు వాటిని వ్రాసిందీ లేనిదీ, యీ మొదలైన విషయాలను యింకా గట్టిగా ధృవపరచవలసి ఉన్నదన్నారు

ఈ 'లేఖల విచిత్రం'గా ఉన్నవంటూ, యింతకంటె అధికంగా శాసేమీ ఇప్పటికీ, వాటిని గురించి యింకా ఎక్కువ వివరాలు తెలుసుకోగోరుతున్నానని ప్రధాని తెలియజేశారు.

ప్రధాని చెప్పిన సంగతులను విన్న మీదట సభాపతి యీ వాయిదా తీర్మానాలను త్రోసిపుచ్చారు

విదేశాంగశాఖ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, మార్చి 29 టిబెట్ విప్లవాన్ని నడిపేకేంద్రం కాలింపాంగ్‌లో ఉన్నదని పేర్కొంటూ, నవచైనా వార్తాసంస్థ గతరాత్రి చేసిన సూచనను భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు గట్టిగా ఖండించారు

పాత్రికేయులు, చాంగ్ కైషేక్ మనుషులవారు విదేశవిద్రోహులు, యీ విప్లవాన్ని పురికొల్పించారు టిబెట్ విప్లవం యిట్లా యీ పద్ధతులలో నడవాలని ఆదేశాలు పంపేకేంద్రం కాలింపాంగ్‌లో ఉంది వారికాయకుడు లేదనీ లాంగ్యా వీరాంగ్రోకా అని యీ చైనా వార్తాసంస్థ పేర్కొన్నది విదేశాంగవ్యవహారశాఖ ప్రతినిధి యింకాయీవిధంగా తెలియజేశారు. టిబెట్‌నుంచి అనేకమందివచ్చి కాలింపాంగ్‌లో బసచేశారంగా నివసిస్తున్నారు ఈ విప్లవం చెలరేగిన తరువాత అక్కడినుంచి వచ్చినవారుగూడా అందులో కొందరు ఉన్నారు. ఒక మిత్రదేశానికి వ్యతిరేకంగా భారత భూభాగంమీద వారు ఎలాంటి ప్రచారంగూడా కొనసాగించరాదని భారత ప్రభుత్వం వారికి అనేకసార్లు స్పష్టంచేసిఉంది.

కడపటివారి వీరిని యిట్లా పొత్పరించి అరుమాపాలైంది. అప్పటినుంచి వారు ప్రశాంతంగానే ఉంటున్నారు. వారుగానీ, యింకా యితరులు ఎవరైనాగానీ, కాలింపాంగ్‌లోను యింకా యితరత్రా ఎక్కడాగూడా ఎలాంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలను జరపలేదు. కాబట్టి యీ విప్లవ కార్యకలాపాలకు కాలింపాంగ్ కేంద్రం అనటం శుద్ధ తప్పు.

భారత టిబెట్ పరిసరాలలోని తనిఖీ కేంద్రాలవద్ద కనిపించిన బందోబస్తు ఏర్పాటైంది ఈ ఉభయదేశాలమధ్య జరిగే రాకపోకలపై గస్తీవర్యలు కట్టుదిట్టంగా అమలుజరుపబడుతున్నవి."

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు మార్చి 28 న మరణించారు. గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ రెవెన్యూమంత్రి శవంపై పుష్పగుచ్ఛం ఉంచి తమ నివాళి ప్రకటించారు.

శ్రద్ధాంజలి సమర్పిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి.

ప్రభుత్వ లాంఛనాలతో స్వగ్రామం ముక్కామలలో శ్రీ కళా అంత్యక్రియలు

ముక్కామల, మార్చి 29: శ్రీ కళా వెంకటరావుగారి భౌతికదేహమునకు ఇక్కడ ఈ ఉదయం 10-35 లకు ప్రభుత్వ లాంఛనాలతో అగ్ని సంస్కారం జరిగింది. వెంకటరావుగారి మేనల్లుడు శ్రీ ఆళ్ళ వెంకటేశ్వరరావు (సాని) చితికి నిప్పు అంటించారు. శాస్త్రోక్తంగా కర్మకాండలు ప్రారంభమైనాయి, పోలీసులు గౌరవసూచకంగా మూడు వరసలు తుపాకులు పేల్చారు.

ఉదయం 9-15 లకు ముక్కామల గ్రామానికి ఆరుఫర్లాంగులలో వున్న స్మశానమునకు శవ ఊరేగింపు బయలు దేరింది. వారిపాడుగుడా జనం వేలకు వేలు వారుదరీరి నిలబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి శ్రీ పట్టాభి రామారావుతోపాటు జిల్లా అధికారులు, శాసనసభ్యులు సర్వశ్రీ యం. కొరిప్పేంద్రప్రసాద్, అల్లూరి బాపినీడు, మూర్తిరాజు, రేవళ్ళ తిరుపతిరావు, జి. నరసింహమూర్తి, శాసన పరిషత్తు సభ్యులు సర్వశ్రీ పుండువల్లి సత్యనారాయణమూర్తి, రావు అప్పయ్యశాస్త్రి రావు, జిల్లా నాయకులు శ్రీ బిక్కిన వెంకటరత్నం, పెన్మత్స సత్యనారాయణరాజు వాడ్రేవు జగన్నాథరాజు, డిప్యూటీ కలెక్టరు కృష్ణారావు ప్రభృతులు ముక్కామల వచ్చి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

తొలిరోజు ఉదయంనుంచి అనేక వేలమంది శ్రీ వెంకట్రావుగారి భౌతిక దేహమును దర్శించి తోవ్లు అర్పించుకున్నారు. స్మశానంవద్దకు వేలమంది జనం చేరారు.

వెంకటరావుగారి మేనల్లుడు శ్రీ ఆళ్ళ వెంకటేశ్వరరావు (సాని) చితికి నిప్పు ఉదయం పదీ ఇరవై అయిదుకు నిప్పు అంటించారు. పన్నెండింటికి దేహంమీద పూలదండలు వుంచారు. కొత్తపేట కాంగ్రెసు, కాకుమండ్రి కేశవ మిల్స్ కార్మిక సంఘం, పల్లిగడ్డ డిపార్టుమెంటువారు వెంకటరావుగారి భౌతిక దేహంమీదపుష్పగుచ్ఛములు వుంచారు. కొత్తపేట అంగాడి పేటలు మీదుగా అమలాపురం తీసుకొని వెళ్ళారు. అక్కడ చేరిన అశేష ప్రజానీకం దారి పొడుగునా నిలువెడి పుష్పాలు జల్లారు.

అమలాపురంలో

బొబ్బర్లంకనుంచి పాయంకాలం ఏడుముప్పావుకు కాలు అమలాపురం వచ్చింది. సుబ్బరాజు భవనంవద్ద ఆగింది అక్కడ జరిగిన సభలో శ్రీ వెంకట్రావు ప్రజాసేవా విశేషాలను విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు వివరించారు.

అమలాపురంనుంచి కాలు ముక్కామలకు చేరేప్పటికి మొన్నరాత్రి తొమ్మిదయింది. శ్రీ వెంకట్రావుగారి భార్య రాజేశ్వరమ్మ, కాకమరిడి శ్రీ కామయ్య గార్లు కవంతో ముక్కామలవచ్చారు.

న్యూఢిల్లీ, మార్చి 29 పంజాబ్‌లోని నురుజ్వారాల యాజమాన్యంలో ప్రభుత్వ ప్రమేయంపట్ల నిరసనచూపుతూ, నిరశనదీక్షకు పూనుకొనే నిర్ణయాన్ని ఒకటిరెండు రోజుల్లో ప్రకటిస్తానని మాస్టర్ తారాసింగ్ చెప్పారు.

నీళ్ళు అడిగి పన్నగిల్లుతున్నదనీ, యీ విషయాన్ని తాడోపేడో తేల్చివేయాలనీ వీరన్నారు.

అస్సాంలో విమానం కూలి 24 మంది మృతి

మృతులలో అయిదుగురు పిల్లలు, నలుగురు స్త్రీలు, నలుగురు వైమానికులు

కలకత్తా, మార్చి 29 — భారత విమానసంస్థకు చెందిన డకోటావిమానం నేటి ఉదయం అస్సాంలో హైలఖండీవద్ద కూలిపోయినది. విమానంలో వున్నవారందరు — వైమానికులతో కలిసి మొత్తం 24 మంది మృతిచెందారు.

ఈ ప్రయాణీకుల విమానం అగర్తలా నుంచి బయలుదేరిన కొంచి సేపటికే సిల్చార్‌కు 35 మైళ్ళదూరంలో హైలఖండీ వద్ద కూలిపోయినది. 30 మంది ప్రయాణీకులలో అయిదుగురు పిల్లలు నలుగురు స్త్రీలు ఉన్నారు

వైమానికులు నలుగురు జారిపేర్లు కాప్టన్ ఎస్. కె చక్రవర్తి (పైలట్), శ్రీ ఎ ఎస్ సాక్రా (ఫస్ట్ ఆఫీసర్), శ్రీ ఎ ఆర్. కార్ (రేడియో ఆఫీసర్)

(శ్రీ పి డిసోజా (స్టూవర్డ్)

భారత విమానసంస్థ (ఐ ఎ సి) ఫైటర్ ఆపరేషన్స్ అధికారి కాప్టన్ గంగూలీ ఇక్కడి నుంచి విమానంలో ప్రమాదం సంభవించిన ప్రదేశానికి వెళ్లారని ఆ సంస్థ ట్రాఫిక్ అధికారి చెప్పారు

సిల్చార్ డెప్యూటి కమిషనరు, ఇతర జిల్లా అధికారులతో కలిసి అక్కడికి వెళ్లారు

అగర్తలా విడిచిన కొలదిసేపటికే ఆ డకోటా విమానం హైలఖండీవద్ద కూలినదని, ఈ దుర్ఘటన 10-50 గంటల ప్రాంతంలో సంభవించినదని భారత విమాన సంస్థ ప్రాంతీయాధికారి ప్రకటించారు ప్రమాదానికి గురిఅయిన వారిని అవకాశం ఉంటే రక్షించడానికి ఒక తర్గం అక్కడికి వెళ్ళినది

విమానం కూలిన సమాచారం చేరిన వెంటనే సబ్ డివిజనల్ ఆఫీసరు పోలీసు డెప్యూటి సూపరింటెండెంటు, సమాజ విశేష కేంద్రం అధికారి హుటాహుటి ఆ ప్రదేశానికి వెళ్ళారని కరీంగంజ్ నుంచి వచ్చిన వార్తలో ఉన్నది

సహాయానికి పిలుపు

ఈ డకోటా విమానం నేటి ఉదయం 8 గంటలకు కలకత్తా డమ్‌డమ్ విమానాశ్రయంనుంచి వెళ్ళినది ఇంఫాల్ గమ్యస్థానం వివిధప్రదేశాలకు వెళ్ళే 22 మంది ప్రయాణీకులు, కలుగురు వైమానికులు ఉన్నారు. అగర్తలా విడిచిన వెంటనే పైలట్ వైర్‌లెస్‌ద్వారా సహాయం కోరుతూ సందేశం (ఎస్ ఓ ఎస్) పంపారు. వాతావరణ పరిస్థితి చాలా ప్రతికూలంగా ఉన్నదని తెలియపరిచారు. తరువాత ఆ విమానంతో సంబంధం తెగిపోయినది.

అస్సాంలో ఇంతటి ఘోరమైన విమాన ప్రమాదం మున్నెన్నడూ సంభవించలేదు.

ప్రమాదానికి గురిఅయి ప్రాణాలు కోల్పోయిన వారి బంధువులకు ఆ సమాచారం తెలియపరచినట్లు విమానసంస్థ అధికారులు చెప్పారు.

కృష్ణనీటిలో ఎక్కువవాటా: మైసూరు ప్రభుత్వం కోరికి

బెంగుళూరు, మార్చి 29 రాష్ట్రాల పునర్నిర్మాణ ఫలితంగా కేంద్ర, జలవిద్యుత్ మండలి కృష్ణానదీ జలాల పునర్విభజనగూర్చి కొన్ని తాత్కాలిక ప్రతిపాదనలు చేసినట్లూ వానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లూ మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ తిమ్మబయ్య ఇవ్వాళ శాసనసభలో చెప్పారు

అంతరాష్ట్రాల నదీ సమస్యలగూర్చి, నదీలోయ ఒప్పందాలనుగూర్చి పరిశీలించి ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేసినట్లుకూడ తెలియజేశారు.

"బొంబాయిలోని కర్నాటక ప్రాంతాలు, హైదరాబాదులోని కర్నాటక ప్రాంతాలు మైసూరులో కలిసినందున 1951 లో ప్రణాళికాసంఘం నిర్ణయించిన పాటాకంటే కృష్ణనీరు మైసూరుకు ఇంకా ఎక్కువ రావలసి వుంటుంది" అని చెప్పారు

తుంగభద్రగురించి శ్రీ తిమ్మబయ్య ఇంకా ఇలా అన్నారు "రాష్ట్ర పునర్నిర్మాణం జరిగినతరువాత మైసూరు ఆంధ్రలమధ్య అనేక సమావేశాలు జరిగాయి. దిగువకాలువ, నడివైపు, విద్యుచ్ఛక్తి విషయంలో ఒప్పందం కుదిరింది. నడివైపు దిగువకాలువ విషయంలో కుదరలేదు. ఆ విషయాన్ని భారత ప్రభుత్వానికి పంపాలని నిశ్చయించుకున్నాం. ఒప్పందం కుదుర్చుకునే ముందు మిగులు నీరుపంపిణీ సమస్యను కూడా చర్చిస్తాం."

Phone: 251 Tele. BANKERS

సిలోను యాత్ర

తక్కువ ఖర్చులో మిక్కిలి సౌకర్యములతో ఏర్పాటు చేయబడినది

దక్షిణదేశయాత్రలతోపాటు, స్టీమరులో ప్రయాణము 3 వ క్లాసు టిక్కెట్టు, 85 రోజులకు రు. 320/- ప్రత్యేకం సిలోను మాత్ర విమానములో ప్రయాణము 3 వ క్లాసు బుక్కింగు రిజర్వేషనుతో 17 రోజులకు. 520/- కొనవాసింగు సమర్థతలకు ఏజంట్లు కావలెను.

వివరములకు - ఆంధ్రా ట్రావెల్ ఏజన్సీ, (రిజిస్టర్డు)

జి కె న్యూ కళ్ళపురం, కాకినాడ.

రాష్ట్రవార్తలు

బేతవోలు

నడిపాడజిల్లాలో బేతవోలులో శ్రీ అనంతేశ్వరస్వామి దేవాలయంలో అరు నెలలుగా శ్రీ నండూరి సుబ్రహ్మణ్యం శాస్త్రులు, మహాభారత పురాణ కాలక్షేపం జరుపుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ ఉద్యోగి శ్రీ ఆంజనేయ మూర్తిశ్వరరావు, ధర్మకర్తలు ఈ కార్యక్రమానికి ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇరుగుపొరుగు గ్రామాలనుంచి బాలామంది వచ్చి పురాణం వినిపోతున్నారు.

గుడివాడ

గుడివాడ సబ్ జైలునుంచి 1959 జనవరి 12 న తప్పించుకొని పారిపోయిన ఇద్దరు గజదొంగలలో షేక్ బాబా జగ్గయ్యపేట చేరువలోనూ, వెంకట సుబ్బారెడ్డి కోటప్పకొండ తిరణాల లోనూ పట్టుబడినట్లు తెలిసింది. వీరిద్దరూ గుడివాడ సబ్ జైలు ఊచలలోకి జనవరి 12 న తరలింపబడినవి.

విశాఖపట్టణం

హిందీపటీర శాస్త్రి కోత్సవం శ్రీ వి. దశరథరామయ్య అధ్యక్షతన జరిగింది. హిందీ పటీర కార్యక్రమాలను శ్రీ కరణ సుబ్బారావు నిర్వహించారు. శ్రీయుతులు చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మ, కేసుగంటి అనంతరావు, ఎస్. కృష్ణమూర్తి గారలు ప్రసంగించారు. కాళికల నృత్యం, బహుమతుల పంపిణీ జరిగినది.

తణుకు

వైద్యనరసింహులు క్రమం అధ్యక్షతన శ్రీ అగ్నిహోత్రం శేషాచార్యులు అధ్యక్షతన జాన్పదు ఆదంట లక్ష్మీపతి జన్మదినోత్సవం జరిగింది. సభను శ్రీ మంగపుంట సత్యనారాయణ కృష్ణమూర్తి ప్రారంభించారు. శ్రీయుతులు గంగరాజు వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, బాదలి సుబ్బాయశాస్త్రి, పత్రికర్తల వెంకటలక్ష్మణాచార్యుల గారలు ప్రసంగించారు.

ఏలూరు

కి. అర్. రెడ్డి కాలేజ ఉద్యోగుల సంఘానికి ఈ క్రింద కార్యవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు-శ్రీ మానుకొండ పట్టిరాజారావు, ఉపాధ్యక్షుడు-శ్రీ కాకు అప్పారావు, కార్యదర్శి-శ్రీ కోన భళ్ళారావు, సహకార్యదర్శి-శ్రీ టి. బాలయ్య-కోశాధికారి-శ్రీ జి. వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు-శ్రీయుతులు వి. రంగారావు, ఎస్. పి. పోతురాజు, బి. బలేరావులు, కె. నాగభూషణరావు, వి. కృష్ణమూర్తి, ఎక్. యల్లయ్య గారలు.

విజయ

అనకాపల్లి సంగీత నాట్యమండలి అధ్యక్షుడు కార్యదర్శులుగా శ్రీయుతులు ఇనటూరి కోటేశ్వరరావు, సుందర కనకాచారులుగారలు ఎన్నికైనారు. తొమ్మిదిమంది గార్యవర్గసభ్యులు ఎన్నికైనారు.

ఒంగోలు

ఒంగోలు సందర్భంలో ఈనెల 26 న శ్రీ కాటేల్ కాపులో కౌముదిహవనం జరిగింది. ఆ తరువాత వీధులలో హోలీ జరిగింది. కోయ, లా, అంకాడీల నృత్యాలు జరిగినవి.

చేబ్రోలు

నిడుమోలులోని గ్రామపక్ష సంవత్సరి వృద్ధి శేంద్రం ప్రోత్సాహంతో చేబ్రోలులో పశుప్రదర్శనకు శ్రీ జానిరెడ్డి యంత్రమాలి ఈనెల 22 న ప్రారంభోత్సవం చేశారు. జిల్లాప్రణాళికల శాఖాధికారి శ్రీ మూలకోండయ్య అధ్యక్షత వహించారు. ముట్లూరు వాస్తవ్యులు శ్రీ అయినంపూడి కోటయ్య ఓంగోలు జాతి ఆవుకు మొదటిబహుమతి బహుమతి. శ్రీ వెన్నకోటవరావు వందన సమర్పణ చేశారు.

కొవ్వాడ

కోవాడప్రాంత ఆయుర్వేద మహాసభ శ్రీ పి. టి. వెంకటాచార్యుల అధ్యక్షతన ఈనెల 20 న జరిగింది. శ్రీ మల్లెల కోదండపాణి చక్రవర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చందు సుబ్బారావు, పి. ఆప్పాలరావు, ఎమ్. వి. రంగాచారి, ఎన్. వి. కృష్ణమూర్తిమొదలైనవారు ప్రసంగించారు. శ్రీ రంగరాజు విందువిర్పాటు చేశారు.

తాడిపత్రి

తాడిపత్రి భూమి రక్షణ సహకార బ్యాంకుకు ఈ క్రింది పాలకవర్గం ఎన్నికైనారు అధ్యక్షుడు-శ్రీ కె. సి. నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు-శ్రీ జి. యల్లారెడ్డి, కార్యదర్శి-శ్రీ పి. రామకృష్ణారెడ్డి, కోశాధికారి-శ్రీ జి. నారాయణరెడ్డి, డైరెక్టర్లు-శ్రీయుతులు ఆర్. సుంద్రాయుడు, వి. జయరామిరెడ్డి, జాగూరు సుబ్బారెడ్డి, ఆర్. వెంకటయ్య, ఎల్. శ్రీరామరెడ్డి గారలు. ఆంధ్ర కేంద్ర భూమితనఖా సహకార బ్యాంకు ప్రతినిధిగా శ్రీ కె. సి. నాగిరెడ్డి ఎన్నికైనారు.

బాపట్ల

బాపట్ల సంగీత నాట్యమండలి అధ్యక్షుడు కార్యదర్శులుగా శ్రీయుతులు కనకరత్నాచారులుగారలు ఎన్నికైనారు. తొమ్మిదిమంది గార్యవర్గసభ్యులు ఎన్నికైనారు.

అల్లెందు

అల్లెందు సందర్భంలో ఈనెల 26 న శ్రీ కాటేల్ కాపులో కౌముదిహవనం జరిగింది. ఆ తరువాత వీధులలో హోలీ జరిగింది. కోయ, లా, అంకాడీల నృత్యాలు జరిగినవి.

చేబ్రోలు

నిడుమోలులోని గ్రామపక్ష సంవత్సరి వృద్ధి శేంద్రం ప్రోత్సాహంతో చేబ్రోలులో పశుప్రదర్శనకు శ్రీ జానిరెడ్డి యంత్రమాలి ఈనెల 22 న ప్రారంభోత్సవం చేశారు. జిల్లాప్రణాళికల శాఖాధికారి శ్రీ మూలకోండయ్య అధ్యక్షత వహించారు. ముట్లూరు వాస్తవ్యులు శ్రీ అయినంపూడి కోటయ్య ఓంగోలుజాతి ఆవుకు మొదటిబహుమతి బహుమతి. శ్రీ వెన్నకోటవరావు వందన సమర్పణ చేశారు.

కొవ్వాడ

కోవాడప్రాంత ఆయుర్వేద మహాసభ శ్రీ పి. టి. వెంకటాచార్యుల అధ్యక్షతన ఈనెల 20 న జరిగింది. శ్రీ మల్లెల కోదండపాణి చక్రవర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చందు సుబ్బారావు, పి. ఆప్పాలరావు, ఎమ్. వి. రంగాచారి, ఎన్. వి. కృష్ణమూర్తిమొదలైనవారు ప్రసంగించారు. శ్రీ రంగరాజు విందువిర్పాటు చేశారు.

తాడిపత్రి

తాడిపత్రి భూమి రక్షణ సహకార బ్యాంకుకు ఈ క్రింది పాలకవర్గం ఎన్నికైనారు అధ్యక్షుడు-శ్రీ కె. సి. నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు-శ్రీ జి. యల్లారెడ్డి, కార్యదర్శి-శ్రీ పి. రామకృష్ణారెడ్డి, కోశాధికారి-శ్రీ జి. నారాయణరెడ్డి, డైరెక్టర్లు-శ్రీయుతులు ఆర్. సుంద్రాయుడు, వి. జయరామిరెడ్డి, జాగూరు సుబ్బారెడ్డి, ఆర్. వెంకటయ్య, ఎల్. శ్రీరామరెడ్డి గారలు. ఆంధ్ర కేంద్ర భూమితనఖా సహకార బ్యాంకు ప్రతినిధిగా శ్రీ కె. సి. నాగిరెడ్డి ఎన్నికైనారు.

కాకినాడ

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు కన్సర్వేటర్ అసిస్టెంటు శ్రీ జి. నారాయణపెట్టి నిజామాబాదు జిల్లా కలెక్టరుగా బదిలీ అయిన సందర్భంలో కాకినాడ పౌరసంఘాల ఆధ్వర్యాన యీనెల 22-వ తేదీన విందు జరిగింది. పలువురు శ్రీ పైడా వెంకటనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీయుతులు బద్దన వ్యాసరావు, ఏలేటి శేషగిరిరావు, వంటు భాస్కరరావు గారలు ప్రసంగించారు. శ్రీ టి. నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

పామర్రు

పామర్రులో క్రైస్తవ మహాసభలు ఆరురోజులు జరిగినవి. రెవరెండ్ విలియమ్ పేర్పల్, కుమారి మేబల్, శ్రీయుతులు టి. ఎమ్. వర్గీస్, కె. జె. ఫిలిప్, జార్జి థామస్ పరదేశి, సి. ఇబ్రహీం, సి. ఇ. వర్గీస్, ఐ. సి. మాత్యూ, ఎన్. మాత్యూగారలు ఉపన్యాసాలిచ్చారు. డాక్టరు కె. ఎమ్. జార్జ్ వందన సమర్పణ చేశారు.

ఏలూరు

ఏ. ఆర్. రెడ్డి కాలేజ ఉద్యోగుల సంఘానికి ఈ దిగువ కార్యవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు-శ్రీ మానుకొండ పట్టిరాజారావు, ఉపాధ్యక్షుడు-శ్రీ కాకు అప్పారావు, కార్యదర్శి-శ్రీ కోన భళ్ళారావు, సహకార్యదర్శి-శ్రీ టి. బాలయ్య-కోశాధికారి-శ్రీ జి. వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు-శ్రీయుతులు వి. రంగారావు, ఎస్. పి. పోతురాజు, బి. బలేరావులు, కె. నాగభూషణరావు, వి. కృష్ణమూర్తి, ఎక్. యల్లయ్య గారలు.

విజయ

అనకాపల్లి సంగీత నాట్యమండలి అధ్యక్షుడు కార్యదర్శులుగా శ్రీయుతులు ఇనటూరి కోటేశ్వరరావు, సుందర కనకాచారులుగారలు ఎన్నికైనారు. తొమ్మిదిమంది గార్యవర్గసభ్యులు ఎన్నికైనారు.

అల్లెందు

అల్లెందు సందర్భంలో ఈనెల 26 న శ్రీ కాటేల్ కాపులో కౌముదిహవనం జరిగింది. ఆ తరువాత వీధులలో హోలీ జరిగింది. కోయ, లా, అంకాడీల నృత్యాలు జరిగినవి.

చేబ్రోలు

నిడుమోలులోని గ్రామపక్ష సంవత్సరి వృద్ధి శేంద్రం ప్రోత్సాహంతో చేబ్రోలులో పశుప్రదర్శనకు శ్రీ జానిరెడ్డి యంత్రమాలి ఈనెల 22 న ప్రారంభోత్సవం చేశారు. జిల్లాప్రణాళికల శాఖాధికారి శ్రీ మూలకోండయ్య అధ్యక్షత వహించారు. ముట్లూరు వాస్తవ్యులు శ్రీ అయినంపూడి కోటయ్య ఓంగోలుజాతి ఆవుకు మొదటిబహుమతి బహుమతి. శ్రీ వెన్నకోటవరావు వందన సమర్పణ చేశారు.

కొవ్వాడ

కోవాడప్రాంత ఆయుర్వేద మహాసభ శ్రీ పి. టి. వెంకటాచార్యుల అధ్యక్షతన ఈనెల 20 న జరిగింది. శ్రీ మల్లెల కోదండపాణి చక్రవర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చందు సుబ్బారావు, పి. ఆప్పాలరావు, ఎమ్. వి. రంగాచారి, ఎన్. వి. కృష్ణమూర్తిమొదలైనవారు ప్రసంగించారు. శ్రీ రంగరాజు విందువిర్పాటు చేశారు.

తాడిపత్రి

తాడిపత్రి భూమి రక్షణ సహకార బ్యాంకుకు ఈ క్రింది పాలకవర్గం ఎన్నికైనారు అధ్యక్షుడు-శ్రీ కె. సి. నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు-శ్రీ జి. యల్లారెడ్డి, కార్యదర్శి-శ్రీ పి. రామకృష్ణారెడ్డి, కోశాధికారి-శ్రీ జి. నారాయణరెడ్డి, డైరెక్టర్లు-శ్రీయుతులు ఆర్. సుంద్రాయుడు, వి. జయరామిరెడ్డి, జాగూరు సుబ్బారెడ్డి, ఆర్. వెంకటయ్య, ఎల్. శ్రీరామరెడ్డి గారలు. ఆంధ్ర కేంద్ర భూమితనఖా సహకార బ్యాంకు ప్రతినిధిగా శ్రీ కె. సి. నాగిరెడ్డి ఎన్నికైనారు.

కాకినాడ

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు కన్సర్వేటర్ అసిస్టెంటు శ్రీ జి. నారాయణపెట్టి నిజామాబాదు జిల్లా కలెక్టరుగా బదిలీ అయిన సందర్భంలో కాకినాడ పౌరసంఘాల ఆధ్వర్యాన యీనెల 22-వ తేదీన విందు జరిగింది. పలువురు శ్రీ పైడా వెంకటనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీయుతులు బద్దన వ్యాసరావు, ఏలేటి శేషగిరిరావు, వంటు భాస్కరరావు గారలు ప్రసంగించారు. శ్రీ టి. నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

పాగాకు రైతులకు పొగర్యాలు

మరిత్రులకు విజ్ఞప్తి

కాకినాడ, మార్చి 26: గుంటూరు మార్కెట్టు కమిటీ అధ్యక్షులు శ్రీ ఆకెపీరాలెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎక్. నాగేశ్వరరావు సాయంకాలం మంగళగిరి ప్రాంత అభివృద్ధిసంఘం ఉపాధ్యక్షులు శ్రీ అన్నె సుబ్బయ్య, శ్రీ టి. చక్రరెడ్డి, కాకినాడ పంచాయతీ అధ్యక్షులు శ్రీ గోగినేని కనకయ్య, శ్రీ మూడవ నారాయణస్వామి గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. పి. రాజ్వాడీసీ, అర్థికమంత్రిత్వశాఖ వ్యవసాయశాఖముంత్రిత్వ, రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు శ్రీ బి. వెంకటప్పయ్యనూ ఈ నెల 17, 18 తేదీలలో కలుసుకుని బ్యాంకుద్వారా పొగాకు రైతులకు ఎకరానికి రు 500 చొప్పున అప్పుగా ఇప్పించవలసినదిగానూ, ఇతర పొగర్యాలను ఏర్పాటు చేయించవలసినదిగానూ విజ్ఞప్తిచేశారు. పొగాకు, వేరుశనగవంటి పంటలని నిలవచేసేందుకు రు 15 లక్షల ఖర్చుతో గుంటూరులో ఒక గిడ్డంగిని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగులసంస్థ నిర్మిస్తుందని తెలిసింది. (స్వ. వి.)

తాడికొండ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

తాడికొండ, మార్చి 26: తాడికొండ ఉన్నతపాఠశాల వార్షికోత్సవం గుంటూరు హిందూకాలేజ ప్రధానాధ్యాపకుడు శ్రీ వల్లభశాస్త్రుల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. పాఠశాల వార్షిక నివేదికను శ్రీ మూడిరాజు వరసింహారావు చదివారు. తన అమెరికా పర్యటనానుభవాలను శ్రీ సుబ్బారావు వివరించి విద్యావిధానం గురించి మాట్లాడారు. చిత్రప్రదర్శనం జరిగింది. విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడినవి. దాతలకు పాఠశాలవర్గం కార్యదర్శి శ్రీ గోగినేని కనకయ్య విజ్ఞప్తి చేశారు. వర్ణచిత్రం రచించిన విద్యార్థి కోసా శ్రీరాములుకు రు. 150 బహుమతి ఇచ్చారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అనుస్థానిక వి. ఎల్. టి. డి. కంపెనీ మేనేజరు శ్రీ మంతా సూర్యనారాయణ పంచిపెట్టారు. బాలబాలికల విచిత్రవేషాలూ, పాటలూ జరిగినవి.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 1

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా 7-15 కనులకు కైలాసవాద 7-45 సంగీతశిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా 8-30 హిందూస్థానీ సంగీతపాఠము

మ॥ 22-40 మహిళాసమాజం ప్రసంగము 1 కార్మికుల కార్యక్రమము 1-30 భక్తి సంగీతం 1-50 తె వా 2 తబ్లా నిలయవిద్వాంసులు 2-10 ఉర్దూ. వా 2-30 వి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూ నాటికలు 7 తె వా 7-15 'అదాన్' ప్రదాన్' (హిందీ) 7-60 (మద్రాస్ నుండి రిలే) 7-40 విరాము సంగీతము 7-45 సుగమ సంగీత్ 8 పంచతంత్రం (మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 సుగమ సంగీత్ 9 అం. వా 9-15 ఉర్దూ వా 9-30 బొంబాయి నుండి రిలే 11 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

(30 35 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 2-10 నిలయ విద్వాంసం నిలయవిద్వాంసులు.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వలె 9-15 లలిత సంగీత్ 9-30 ఎ వలె 11 వా తా వ రణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 వాద్యసంగీతము 6-40 భక్తిరంజని 7 తె వా. 7-15 హైదరాబాద్ ఎ వలె 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1 కార్మికుల కార్యక్రమము 1-30 లలిత సంగీతం 1-50 తె. వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (మద్రాస్ నుండి రిలే) 7-40 విరాము సంగీతం 7-45 పిల్లలకు పాటలు 8 పంచతంత్రం (మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 సుగమ సంగీత్ 9 అం. వా 9-15 ఉర్దూ వా 9-30 బొంబాయి నుండి రిలే 11 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 సుంకళగానం 7 తుది ప్పాడల్‌కళ 7-10 తేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన (తమిళము) 7-15 తి వా. 7-30 వి. సుబ్రహ్మణ్యి అయ్యర్ 8 మధురగీతం.

మ॥ 1 పెణ్ణులకం (తిరుచ్చి నుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం వా. 1-50 గీతమంజరి 2 వ వా. 2-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 5-30 వి. సూర్యకాంతం వీణ 5-05 ప్రాంతీయ వెయిదికళ్ (తమిళము) 6-15 గ్రామదిగ్విజయకళ్ (తిరుచ్చి నుండి రిలే) 7-15 త. వా. 7-30 తిరుచ్చివరె 7-45 వెయిది విళక్కం 8 టి డి జయలక్ష్మి 8-30 ఢిల్లీ వలె 8-50 వాద్య సంగీతము 9 తేవారం, తిరువాచకం వి పోమసుందరం 9-30 సంగీతామృతం 9-45 ఎస్. డి కుప్పస్వామిబాదస్వరం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(811 83 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె, 7-00 తె. వా. 7-15 వాద్యగోష్ఠి, 7-30 ఎ వలె, 8-00 అం వా.

(211 31,28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్య క్రమము (తమిళము) 1-00 కదంబం, 1-30 అం వా. 1-40 గీతమంజరి, 1-50 తె.వా. 2-00 లలిత సంగీతం

(311.3,60 98 మీటర్లు)

సా॥ 5 30 పాశ్చాత్య సంగీతము, 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము) 6-00 అం వా. 6-05 ఎ వలె, 6-15 కదంబం, 7-00 తె. వా. 7-15 బృందగానం, 7-30 ప్రసంగం, 7-40 రాగవిళక్కం' హుస్సేని, 8-00 పంచతంత్రం సంగీత నాటిక రచన వి. విశ్వేశ్వరరావు, 8-30 అలగ్రామం రామదాసు, 9-00 అం వా 9-15 'నుదరాసులో ఈ వారం' 9-25 వాద్యసంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి

తూర్పుకృష్ణా ఉద్యోగులసభ

బందరు, మార్చి 27: పశ్చిమ గోదావరిజిల్లా నాన్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన తూర్పు కృష్ణాజిల్లా నాన్ గజెటెడ్ ఉద్యోగులసభ నిన్న జరిగింది. జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ వి. విఎస్. పోసుయాజులు, రాష్ట్ర నాన్ గజెటెడ్ ఉద్యోగుల సంఘసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ రాములు ప్రసంగించారు. శ్రీ కె. హరినారాయణ వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

పోస్టాఫీసులలో జరిగే ఘోరాలు

[మనదేశంలోపోస్టాఫీసుల్లోకొన్ని విచిత్రమైనహేరాలు జరుగుతూ వుంటాయి. వాటిల్లో అధికారుల దృష్టికివచ్చి, విచారణలు జరిగి, శిక్షలకు గురవడం మొదలైన సంగతులూ జరుగుతూ వుంటాయి ఇటువంటివి కొన్ని ఉదంతాలు 1958 లో తంతితపాలాశాఖ కార్యాలయాలను తనిఖీ చేసి ఆడిట్ శాఖవారు తమ వివేదికలో పేర్కొన్నారు. వాటిల్లో కొన్నింటిని ఇక్కడ పాఠకులకు అందజేస్తున్నాము.]

* * *

పోస్టాఫీసులలో ఈ ఘోరాలు

నెలింగ్సుబ్యాంకు వ్యాపారందగ్గర, మనీ ఆర్డర్ల బట్వాడాదగ్గర, పోస్టాఫీసు సర్టిఫికేట్లదగ్గర, డబ్బు ఇన్సూరుచేస్తూ వుంటే పంచాయితీలలోను తరచు జరుగుతూ వుంటాయి. ఒకొక్కప్పుడు పోస్టాఫీసులలో డబ్బుగూడా పూర్తిగా మాయమైపోవడం అంటూ వుంటుంది.

1957 జనవరిలో ఇటువంటి ఉదంతం ఒకటి జరిగింది. దేశంలోని ఒకానొక సబ్-పోస్టాఫీసులో ఇవన్నీ పైట్లలో వున్న రు 15,682-5-6 లు ఇన్సైట్లలో వున్నట్టు పోయింది. అదేనెల 18 వ తారీఖున దీన్ని గూర్చి పోలీసు రిపోర్టు జరిగింది, దీన్ని గూర్చి దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు ఆ సంవత్సరం ఫిబ్రవరిలోనే ఆసబ్ పోస్టాఫీసులో పని చేస్తున్న సబ్-పోస్టుమాస్టర్నీ, క్లెర్కునీ పనిలోనుంచి తీసివేశారు

మామూలుగా పోస్టాఫీసుల్లో ఇటువంటి డబ్బు విషయంలో ఏమి జరుగుతుందంటే, ఎరోజు కన్నా డబ్బును, ఆ రోజు సాయంత్రం, తీసుకుపోయి పోలీసుస్టేషన్‌లో వుంచే ఇన్సైట్లలో పెడుతూవుంటారు. ఇది అసలుఅంతా అనుసరించవలసిన పద్ధతి ఇప్పుడు ఈ ఉదంతంలో వచ్చిన పోస్టాఫీసులో ఆ రోజున, అంటే 1957 జనవరి 31 తారీఖున అట్లా జరగలేదు. పోస్టాఫీసులోవున్న ఇన్సైట్లలో సీ అట్టే పెట్టారు. పైగా, అంతడబ్బు అక్కడ వున్నదిగజా అని, జానికి కాపలా పెందలకడ తీర్చాలేమో చెయ్యలేదు. ఆ పోస్టాఫీసులో ఒక శాఖాధికారి గూడా వున్నాడు. కాని అతనికి ఆ క్షణం రోజూనే, అంటే 1957 జనవరి 30 తారీఖునాడు రెండురోజులు సెలవు మంజూరుచేశారు. ఆ మర్నాడు ఈ పని జరిగింది.

ఇన్సూరుచేసిన ద్రవ్యం సరుకు గోలుసవాలు

మనం ఒకచోటినుంచి ఇంకోచోటకు డబ్బు పంపించాలంటే, మనీ ఆర్డరు పద్ధతిని అనుసరించేగాక, పోస్టాఫీసుల్లో, ఇన్సూరు పద్ధతిని అనుసరించి గూడా పంపించవచ్చు. కొన్ని కొన్ని రకాల పాసుగ్రంథాలను గూడా ఇట్లా పంపించేందుకు ఏర్పాట్లు వున్నాయి. ఇట్లా జరిగే డబ్బు, సరుకు, బట్వాడాలలో వ్యత్యాసాలు జరిగి ప్రభుత్వం నష్టపడవలసిన అవసరమూ, నష్టమైన ధనాన్ని పార్టీలకు చెల్లించుతూ వలసిన అవసరమూ కల్గుతూ వుంటుంది.

1956 సెప్టెంబరు 16 వ తేదీనాడు ఒక రిజిస్టరుడు పంచి, దానితోపాటు చాలా రిజిస్టరుడు పరుకులు కన్పించకుండా పోయినాయి. ఈ పోయిన సంచీలో 878 రిజిస్టరు సరుకులు, రిజిస్టర్డు మూట (ఇం దు లలో 8 పా మా గ్రు లు వున్నాయి), 71 ఇన్సూర్డు ఉత్తరాలు, రెండేసి ఇన్సూర్డు ఉత్తరాలువున్న వాల్లు ఇన్సూర్డుమాటలు వున్నాయి. ఇందులో ఇన్సూర్డుఅయిన పొమాగ్రుల విలువ రు 80, 682. 81 అం. రెలలో మెయిలుసంచీలను వేస్తున్నప్పుడు అన్ని సంచులు సరిగ్గావున్నట్లే లెక్కచేరింది. అతర్వాత తనిఖీచేయగా, ఈసంచి ఒక్కటే కన్పించలేదు. దాని బదులు ముందుగ్రామకున్న జాబితాలో లేనటువంటి, సంచీ ఒకటి దాని స్థానంలో కన్పించింది అసలు సంచీ ప్రైమెంటో కన్పించలేదు. అందుచేత పోలీసులకు 1956 సెప్టెంబరు 17 వ రిపోర్టుచేశారు. ఇంకా పోలీసుదర్యాప్తు సాగుతోంది.

ఒకసబ్‌పోస్టాఫీసులో సంగతి

1956 జనవరి 11 తారీఖున ఒకానొక సబ్-పోస్టాఫీసులో పనిచేస్తున్న సబ్-పోస్టుమాస్టరు, తన పై అధికారులకు, 1956 జనవరి 10 తేదీనాడు, తన పోస్టాఫీసుకు 8 ఇన్సూర్డుఅయిన కవర్లు వచ్చాయనీ, అకవర్లు పాడైవున్నాయని, తెలియజేసుకున్నారు. ఈ మూడు కవర్లలో బట్వాడాఅయిన డబ్బు విలువ రు 15 వేలు, అకవర్లలోంచి అడబ్బు కాస్తా అదృశ్యం అయిపోయి, దాని స్థానాన్ని, ఇన్నిచిత్తు కాగితం ముక్కలు వున్నాయి.

పోలీసులు ఈతేదీనునుగూర్చి దర్యాప్తు చేశారుగాని, ఫలితం కన్పించలేదు కాని ఈ సందర్భంలో కొన్ని విషయాలు తేలాయి పోస్టాఫీసుకు ఈ కవర్లు వచ్చాయో, అక్కడి పోస్టుమాస్టరు ఇన్సూర్డు మూటను తూకంవేసి, అవి సరిగ్గా, వున్నదీ, లేనిదీ పరిశీలించకోలేదు తూకం వెయ్యకుండానే దాన్ని పగలకొట్టారు. ఇట్లా చెయ్యడం పోస్టాఫీసుల నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం

అంతేగాక, ఈ సందర్భంలో జరిగిన ఈ క్రింద అతర తప్పులను గూర్చి ఆ పోస్టుమాస్టరు వెంటనే తనపై అధికారులకు నివేదించలేదు. (1) రిజిస్టర్డు జాబితాలో ఈ కవర్లు నెంబర్లు ఒకవిధంగానూ, వచ్చిన కవర్లు నెంబర్లు ఇంకోవిధంగానూ వున్నాయి (2) ఈ ఇన్సూర్డు ఉత్తరాలు బాగా పరిశీలించి, పాడైపోయి తున్నాయి (3) ఆ ఉత్తరాలే అసలు తూకం ఎంతో ఇప్పుడు వచ్చిన ఈ ఉత్తరాల తూకం ఎంతో గూడా సరిగ్గా చూచుకోలేదు

ఈ సందర్భంలో తమ విధ్యుక్త ధర్మాన్ని సరిగ్గా పాటించని ఉద్యోగస్థులందరిమీదా, చర్యలు వచ్చుతున్నాయి.

ఇందులో నష్టం అయిన 15 వేల రూపాయలను ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది.

45 వేల రూపాయల డెబ్బు వచ్చిన విధం

1953 మే - నవంబరు నెలల మధ్య గూడా ఇటువంటి దాదే ఒకటి తగిలింది. ఈ సందర్భంలో 45 వేల రూపాయల విలువగల 9 ఇన్సూర్డు కవర్లు పోయినాయి. ఈ కవర్లువున్న సంచి రైలులో పడటంవరకు అంతాసవ్యంగా జరిగినట్లే వుంది. కాని తీరా ఈ మూటను 1956 అక్టోబరు 30 వ తేదీనాడు సబ్-పోస్టాఫీసులో పగలగొట్టే టాటికి, అకవర్లు అందులో లేవు. వెంటనే పోలీసులకు ఈ సంగతి రిపోర్టు చేశారు. అనుమానం మీద పోలీసులు సబ్-పోస్టుమాస్టర్‌ను, డెలివరీ పోస్టాఫీసులోని క్లెర్కును అరెస్టు చేశారు. 1955 డిశంబరులో ఈ అరెస్టులు జరిగాయి. కాని బలమైన సాక్ష్యం లేకపోవడంవల్ల ఈ ఇద్దరినీ 1956 సెప్టెంబరులో వదిలిపెట్టేశారు.

ఆ కవర్లను ఇన్సూరు చేసిన అతని క్లయింటుల 1957 మార్చి 11 నాడు పరిష్కారం అయినాయి. డిపార్ట్‌మెంటల్‌గా జరిగిన చర్యలను పురస్కరించుకొని, 5 గురు ఉద్యోగుల దగ్గర నుంచి రు. 3843 లో రాబట్టవలసిందిగా ఉత్తర్వు చేశారు. ఇంకా ఉద్యోగివిందఇంకా క్రమశిక్షణచర్యలు నడిపిస్తున్నారు. (ఇది 1957 వ సం జరుగవాటికి జరుగుతున్నది)

పోస్టాఫీసు సర్టిఫికెట్ గోల

1954 మే 26 తారీఖున పోస్టాఫీసు సర్టిఫికేట్లు కొనుక్కుని ఒక వ్యక్తి, అధికారులదగ్గర ఒక ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదును గురించి డిపార్ట్‌మెంటల్‌గా పరిశీలన జరిపించగా, 1954 ఆగస్టు 31 తారీఖు తేలినదియం ఏమిటంటే, అసలు ఈ సర్టిఫికేట్లు కొనుక్కున్న మనిషిగాక, ఇంకో ఎవరో మనిషి, పోస్టాఫీసుకువచ్చి, వాటిని 1954 ఏప్రిల్ 10 మొదలు 1954 ఏప్రిల్ 29 తేదీలలోగా డబ్బు చేసుకు పోయాడు. ఇట్లా ఎవరినో సర్టిఫికెట్లు కొచ్చి, ఎవరో డబ్బు చేసుకుపోయిన మొత్తం 29 వేల రూపాయలదాకా వుంది ఇదికాక బోనస్ ఇంకో 4 వేలు. మొత్తం ఇట్లా పరార్రం అయిపోయిన మొత్తం రు 33400 లు. నేనే, ఆ అసలు మనిషిని అని చెప్పి, ఈ అగంతుకుడు ఆ డబ్బు కాజేశాడు ఇది ఒక హెడ్ పోస్టాఫీసులో జరిగింది. ఆ వ్యక్తి ఆ సర్టిఫికెట్లనేగాక, అందుకు కావలసిన అభిజ్ఞాపత్రాలను (ఐడెంటిటి స్లిప్పులు) గూడా ఎట్లా సంపాయించాడో సంపాయించాడు.

ఈ తేదీనుని 1955-జనవరి 17 తారీఖున పోలీసుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంలో ఇప్పుడు ఒక క్లర్కు మీద, ఇద్దరు బయటి వాళ్ళ మీద కోర్టులో చర్యలు నడుస్తున్నాయి.

మనీఆర్డర్ దగ్గర మోసాలు

1950 జనవరి, జూన్ నెలలమధ్య బయటివ్యక్తి ఒకడు 198 దొంగ మనీ ఆర్డర్ల ద్వారా రు 16502-10-0 లు



శుక్రవారం రాత్రి 8.30 గంటలకు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ఆకస్మికంగా మరణించారు.

సన్నిహిత సహచరుడు శ్రీ కళా వెంకటరావు ఆకస్మిక మరణవార్త వినగానే పరామర్శకై వచ్చిన ముఖ్యమంత్రి, తదితరులు.

శ్రీ కళా వియోగానికి ఆంధ్రుల కన్నీరు

రాష్ట్రమంతటా హర్తాళ్, సంతాపసభలు

శుక్రవారం, మార్చి 30: శ్రీ కళా వియోగంతో ఆంధ్ర రాజకీయలోకం కళావిహీనమైంది; రాజకీయ భవనం, ప్రజ్ఞానిధి, పరిపాలనాదక్షుడు, దేశభక్తుడు తమను విడిచి వెళ్ళిపోవడంతో సహచర రాజకీయ నాయకులు, కార్యకర్తల సంతాపతప్తులైనారు.

శ్రీ కళా మృతికి యావన్నాంధ్రదేశం దుఃఖమగ్నమైంది. అనేక పట్టణాలలో అంగళ్లుమూసి, హర్తాళ్ చేశారు; సభలు జరిపి సంతాపం ప్రకటించారు.

రాజమండ్రిలో హర్తాళ్

ఆంధ్రప్రభుత్వ రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మరణాన్ని ఆలకించి ఈనగరం ఆదివారాన్ని బంద్ పాటించింది. ఆయన జన్మస్థానమైన పామర్రు, పెదపారుపూడి, పెదపుల్లేరు, పెదకాకాని, పెదపులిపాక, పెదకొమరవోలు, పెదపాలెం, పెదకూరపాడు, పెదకూరపాడు, పెదపాలెం, పెదకొమరవోలు, పెదపులిపాక, పెదకాకాని, పెదపుల్లేరు, పెదపారుపూడి, పామర్రు గ్రామాలలో కూడా హర్తాళ్ పాటించారు. ఆయన ప్రతిష్ఠను అభినందిస్తూ, ఆయన మృతిపట్ల గాఢమైన సానుభూతిని ప్రకటించారు.

ఏనాడు జిల్లా కలెక్టరు కార్యాలయం మొదలు జాతీయపతాకం జిల్లా కాంగ్రెసు కార్యాలయం వెనుకగల కాంగ్రెస్ పతాకం మరణానికి దించివేశారు. సంతాప సూచకంగా జిల్లాకలెక్టరు కార్యాలయం, తదితరమైనవి నేడు మూసివేశారు.

(స్వ. వి.)

కొవ్వూరులో హర్తాళ్

కొవ్వూరు, మార్చి 29. రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు ఆకస్మిక మృతికి సంతాపంగా ఈ పట్టణంలోని దుకాణాలన్నింటినీ మూసివేశారు. శ్రీ వెంకట్రావు కళాన్ని ఈపూరిమీదుగా తీసుకువెళ్లారని అనుకుని జాతాపువెయ్యి మంది ఊరు పాలిపేరులో చేచి చివరికి ఇంకోకమార్గంలో తీసుకువెళ్ళారని తెలిసి జాలా పాపపడ్డారు

శ్రీ మూగా ప్రకాశ శ్రీకాంతులు అధ్యక్షతన సంతాపసభ జరిగింది శ్రీయుతులు వేలేరాజా వెంకటకృష్ణంరాజు, కొల్లూరి వీరేశాస్త్రి, జాడుపల్లి లక్ష్మీకాంతం పత్రికి, ముక్కు వెంకటరమణగారలు ప్రసంగించారు.

(స్వ వి)

కాళహస్తిలో సంతాపసభ

కాళహస్తి, మార్చి 29 పార్టమెంటు సభ్యుడు శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రెవిన్యూ మంత్రి శ్రీ వెంకటరావు మృతికి సంతాపం ప్రకటించారు శ్రీయుతులు కె. రామదాస్, పర్వతాల కె. సుబ్బరామ గారలు ప్రసంగించారు. శ్రీ కళా అత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానం చేశారు. స్వ. వి.

పెద్దాపురంలో సంతాపసభ

పెద్దాపురం, మార్చి 28 శ్రీ కళా వెంకట్రావు మృతికి సంతాపంగా పెద్దాపురంలో దుకాణాలన్నింటినీ మూసివేశారు. "టిస్ట్ గుడ్" పరిషత్తు ఆధ్వర్యాన శ్రీ బుచ్చి గురుమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో సంతాప సానుభూతి తీర్మానం చేశారు.

తీపువరంలో హర్తాళ్: సంతాపసభ

తీపువరం, మార్చి 29. తీపువరం పట్టణ, తాలూకా కాంగ్రెసు సంఘాలు, కిసాన్, జాతీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన హర్తాళ్ జరిగింది. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కసిలింగారావు అధ్యక్షతన సంతాపసభ జరిగింది శ్రీ కళా వెంకట్రావు కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానం చేశారు

జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సత్యప్రకాశ్, కిసాన్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కొరుమామిడి వెంకటేశ్వరరావు, శ్రీ ఆంజనేయులు శ్రీ కళా కు జోహారులర్పిస్తూ సంతాపం ప్రకటించారు. (స్వ వి)

నరసారావుపేటలో సంతాపసభ

నరసారావుపేట, మార్చి 28: తిలక్ మెమోరియల్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన రెవిన్యూ మంత్రి సంతాపసభ జరిగింది. శ్రీ ఎస్. వేణుగోపాల్ ప్రసంగించారు. శ్రీ వెంకట్రావు అత్మకు శాంతిగా అందరు నిమిషాల మౌనంగా ఉపాధ్యాయులూ, విద్యార్థులు నుంచున్నారు. శ్రీ వెంకట్రావు కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానం చేశారు.

బందరులో విచారం

బందరు, మార్చి 28. శ్రీ కళా వెంకటరావు ఆకస్మికంగా మరణ వదిలారన్నవార్త తెలియగానే తన పట్టణం అంతా విచారమయమయింది ప్రభుత్వ కార్యాలయాన్నింటినీ మూసివేశారు జాతీయ పతాకం సగం దించారు కాంగ్రెసు కార్యాలయంవద్ద కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమై మౌనంగా నల్ల బ్యాడ్జీలను ధరించి పురప్రముఖ సంఘపార్టు జాతా ఊరేగింపుగా వెళ్ళారు. అక్కడ శ్రీ కాశీధాని పూర్ణమల్లి కార్లునుకు అధ్యక్షతన పెద్ద సభజరిగింది శ్రీ కళా వెంకటరావు జీవిత విశేషాలను, ఆంధ్ర రాజకీయాలలో ఆయన కృషిని సభాధ్యక్షులూ, శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి, మండలి వెంకటకృష్ణారావు తదితరులు వివరించారు. మోతే జానకీనారాయణరావు, కళా వెంకటరావు గారల ప్రజా సేవకు జోహారులర్పిస్తూ సంతాప తీర్మానాలు చేశారు.

ఉండి వైద్యమండలి సంతాపం

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి భీమవరం తాలూకా ఉండి ఆయుర్వేద వైద్యమండలి సంతాపం ప్రకటించింది. ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి శ్రీ వెంకటరావు చేసినకృషిని ప్రకటనలో ప్రశంసించి వారికుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

శ్రీ వెన్నెలంటి విచారం

నెల్లూరు, మార్చి 29 ఆంధ్రరాష్ట్రపతి శ్రీ కళా వెంకటరావు ఆకస్మిక మృతికి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య సంతాపం ప్రకటించారు శ్రీ కళా కల్పతరువులా లేకుండా, మెలకువగా లేకుండా మాట్లాడేవారనీ, జనహితకారుడనీ ప్రకటనలో ఉన్నది. శ్రీ కళా నిర్యాణం వల్ల ఆంధ్రమంత్రివర్గంలో ఏర్పడిన పెలితి ఇప్పట్లో భర్తీఅయ్యే అవకాశం కనిపించదన్నారు

కళావిహీనమైన ఆంధ్ర రాజకీయరంగం

చేనేత శ్రామికుల ఆవుని అస్తమయం

ప్రగడకోటయ్య, రమాకాంతరావుల విచారం

హైదరాబాదు, మార్చి 29 ఆంధ్ర చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీ ప్రగడకోటయ్య, శ్రీ జామర్ల రమాకాంతరావుగార్లు శ్రీ కళా వెంకటరావుగారి మరణానికి సంతాపాన్ని తెలియపరుస్తూ ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.—

"శ్రీ కళా వెంకటరావుగారి అకస్మాత్తుగా చేనేత పరిశ్రామికులు తమ నిస్వార్థమిత్రుని, ఆప్తుని కోల్పోయారు. చేనేత పారిశ్రామికులందరు ఆయనకు గొప్ప అభిమానం, ఆదరణ ఉండేవి. ఏ పదవి లేచ్చినా ఆయన చేనేత పారిశ్రామికుల కోసమే పనిచేయటానికి సంసిద్ధంగా ఉండేవారు గత 5 సంవత్సరాలలో ఆయన శాఖలో సంబంధం లేకపోయినా, చేనేతకారులకు ఆయనసలహా, సంప్రదింపులు సర్వదా లభించినవి.

ఆయన చేసిన సేవలన్నిటికి గాంధీ కళ్ళాన్ని మలంకరించి జీర్ణించు కొన్న పెద్దలలో ఆయనఒకరు. గ్రామ సీమలను నిండిపోయిన కుటీర పారిశ్రామికుల పునరుద్ధరణకోసం, దేశకల్యాణానికి జోరోకూర్చుంటేదని విశ్వసించిన దేశభక్తుడాయన. ఎంతో ప్రతిభావంతుడు, విజ్ఞానవంతుడూ అయినప్పటికీ, క్రొత్త విషయం విన్నా, ఎంత చిన్నవారు చెప్పినా ఆసక్తితో ఆలకించి తెలుసుకొనేవారు చేనేత పరిశ్రమకు ప్రత్యేకంగా ఒక పెట్టుబడిసంస్థను నెలకొల్పి విషయంలో ఆయనచేసిన సహాయం చేనేత పారిశ్రామికుల కృతజ్ఞతతో సంస్మరించగలరు. దూరదృష్టి వారాత్ అప్రతిపాదన ఇంకా కార్యరూపం ధరించలేదు.

ఉమ్మడి మదరాసురాష్ట్రి రెవిన్యూ మంత్రిగా ఇమిడాబారీల, తాకాములు రద్దుకు ఆయన కారణభూతుడు కావారు. జాతీయోద్యమంలో త్యాగాలు చేసిన రాజకీయ బాధితులకు ఉపాధులు కల్పించటానికి భూములు పంపకం పథకం ప్రవేశపెట్టి చిరస్మరణీయుడు కావారు. కష్టాలలో కలించక తన ధర్మ నిర్వహణకు కృతనిశ్చయంతో పాటు పడిన ధీశాలి ఆయన

సహకారోద్యమానికి ఆయన పెట్టని కోట, ఆయన కళిమాన విషయమైన ధూమసంస్కరణలు అమలు జరగటాన్ని ఆయన చూడలేకపోవటం దురదృష్టం.

ఆర్థికమంత్రిగా, ప్లానింగ్ మంత్రిగా మూడా అయనసేవ, మరువ లభించింది ఆయన అస్తమయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయ రంగంలో తీరనిలోటు వాటిల్లింది. ఆయన ఇంకా కొంతకాలం పాటు బ్రతికియుంటే మరెంతో అండగా ఉండేవారు.

ఈ విషాద సమయంలో అమరజీవి చేనేత పారిశ్రామికుల తరఫున నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. (స్వ. వి.)

రాజోలులో హర్తాళ్

రాజోలు, మార్చి 28: రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ఆకస్మిక మృతికి సంతాపంగా రాజోలు, మురమండ, పుర, పుగన్న పేటలలో ఇవాళ్ హర్తాళ్ జరిగింది. రాజోలు న్యాయవాదులసంఘం సమావేశంలో సంతాప తీర్మానం చేశారు శ్రీ వెంకటరావుగారి చిత్రపటానికి జోహారు అర్పించడానికి అనేకమంది మహిళలు బయలు దేరివెళ్ళారు (స్వ. వి.)

ఉండి వైద్యమండలి సంతాపం

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతికి భీమవరం తాలూకా ఉండి ఆయుర్వేద వైద్యమండలి సంతాపం ప్రకటించింది. ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి శ్రీ వెంకటరావు చేసినకృషిని ప్రకటనలో ప్రశంసించి వారికుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

ఆశాజ్యోతి ఆరిపోయింది

శ్రీ మాగంటి బాపినీడు విచారం

భారత సేవక్ సమాజ్ దక్షిణప్రాంత కార్యదర్శి శ్రీ మాగంటి బాపినీడు ఈ ప్రకటన చేస్తున్నారు

"మనకాలికులు, నన్ను కీర్తి ఆశా పోరసేవకులూ ఒకరొకరే మనలను విడిచిపోతున్నారు. జ్యోతులుఒక్కొక్కటే రాలిపోతున్నవి. నిన్నగాక మొన్ననే నా మిత్రుడూ-సంస్కర్త-దేశసేవకుడూ శ్రీ నాలే నారాయణరావు మనల్ని విడిచిపోవుట వారి తుదిఘడియలలో సందర్శించుట జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు ఏలూరు ముఖ్యపట్టణం మనుటకు కారణంతో సహాయ మొనర్చిన శ్రీనారాయణరావు, పెంట్రుమొదట ఫిలిం ప్రొడక్షన్ సంస్థనీ స్థాపించిన ఆంధ్రుడు శ్రీ నారాయణరావు. కళాపిపాసి-శ్రీ నారాయణరావు"

"ఇంతలోనే గుణశుమం కళ్లారకముందే కన్నీరు నింపింది మిత్రుడు కళా మరణవార్త పిడుగులాగ ఈ ఉదయం"

"శ్రీ కళా సుప్రసిద్ధ దేశభక్తుడు-త్యాగి-మేధావి-నిర్మాణ చాతుర్యంలో నిపుణుడు-పరిపాలనాదక్షుడు కార్యకర్తలకు, దేశభక్తులకు, రాజకీయ బాధితులకూ, మంత్రివర్గంలోగాని, బయటగాని వున్న ఒక్క ఆశాజ్యోతి ఆరిపోయింది ఎప్పటికప్పుడు ఆరోగ్యం జాగ్రత్త చేయవలసిన పని చాలావుంది అనేఆదర్శాన్ని సాధించేక్రమంలో అయుర్వేదపద్ధతి ఒక ప్రకటన చేశారు అయుర్వేద పట్టం విషయంలో శ్రీ కళా చేసిన కృషిని వైద్యలోకం కలకాలం మరచదు చేసుకోటం మన్నారు త్రిపుద్దన్వంతరి భగవానుడు శ్రీ కళా ఆత్మకు శాంతి ప్రసాదించు గాకయన్నారు

విజయవాడ హోమియో వైద్యసంఘం సంతాపం

శ్రీ కళా వెంకటరావు మృతికి విజయవాడ పట్టణ హోమియో వైద్యసంఘం అధ్యక్షుడు శ్రీ గాదిరాజు వెంకటేశ్వరరావు సంతాపం ప్రకటించారు. హోమియోవైద్యం అభివృద్ధికి శ్రీ వెంకటరావు చేసిన కృషిని ప్రకటనలో ప్రశంసించారు.

అసమాన ప్రతిభాశాలి

తెనాలి, మార్చి 28: అసమాన ప్రతిభాశాలి శ్రీ కళా వెంకట్రావు మృతికి తెనాలి తాలూకా కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ పుయ్యూరు బసిరెడ్డి సంతాపం ప్రకటిస్తున్నారు ఆయనసంకల్పశుద్ధినీ, సేవా తత్పరతినూ, కార్యదక్షతనూ కాంగ్రెసుకార్యకర్తలు అలవరచుకోవాలంటూ శ్రీ కళా కుటుంబానికి శ్రీ బసిరెడ్డి సానుభూతిని తెలియచేశారు.

పరంగల్లు పౌరుల సంతాపం

పరంగల్లు, మార్చి 29: రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మరణవార్త తెలియగానే సంతాపచిహ్నంగా ధాన్యం మార్కెట్‌తో పాటు ఇక్కడ దుకాణాలన్నింటినీ నిన్న మూసేశారు నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామిని మృత్యుంజయ లింగం అధ్యక్షతన సంతాపసభ జరిగింది. దేశానికి శ్రీ వెంకట్రావు చేసిన సేవను వివరిస్తూ, ఆయనకు జోహారు లర్పిస్తూ శ్రీయుతులు టి మాయుగ్రీవాచారి, చేతి శేషవరెడ్డి, బి చంద్రమౌళీశ్వరరావు, రామేశ్వరరావు, టి యస్. మూర్తిగారలు ప్రసంగించారు. రెండు నిముషాలు మౌనంగా నుంచొని సంతాప తీర్మానం చేశారు (స్వ వి)

'ఉత్తమ సేవకుని, పరిపాలనాదక్షుని ఆంధ్రులు కోల్పోయారు'

శ్రీ కళా మృతికి రాష్ట్రపతి విచారం

ముఖ్యసహచరుడు మనకు కాకుండా పోయాడని ప్రధాని నెహ్రూ సంతాపం

హైదరాబాదు, మార్చి 30: రాష్ట్రపతి, ప్రధాన మంత్రి దేశీయ వ్యవహారాలమంత్రి, మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. యన్. ధేబర్, కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు శ్రీ కళా వెంకటరావుగారి మరణమునకు చింతిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి పంపిన సందేశాలు కలిపారు.

రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ సందేశం పంపుతూ "శ్రీ కళా వెంకటరావుగారి మరణంవల్ల ఆంధ్రదేశం ఒకఉత్తమమైన సమర్థుడైన దేశసేవకుని కోల్పోయిందని" అన్నారు

"దేశ స్వాతంత్ర్యంకోసం పని చేసిన పాత కాంగ్రెసు కార్యకర్తలలో శ్రీ వెంకటరావుగారొకరు పరిపాలనా దక్షుడు" అని మూడ చెప్పి శ్రీ వెంకట్రావుగారి కుటుంబానికి తమ సానుభూతిని అందజేయ వలసిందిగా తుంది.

ప్రధానమంత్రి సందేశం

"కళా వెంకటరావుగారు మనిపోయారని వినటానికి చాలా విచారిస్తున్నాను. అనుభవంగలిగిన ముఖ్యసహచరుని కోల్పోయాం ఈ సానుభూతిని మీరు, మీ ప్రభుత్వం స్వీకరించి వారిని శ్రద్ధేశమని కుటుంబానికిమాకా అందజేయ గోరుతున్నాను" అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సందేశంలో తుంది.

శ్రీ వి. సాంబిరెడ్డి సంతాపం

కాకినాడ, మార్చి 28: శ్రీ కళా వెంకటరావు మృతికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. సాంబిరెడ్డి సంతాపం ప్రకటించారు. కళావెంకట్రావు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఆయన ప్రదర్శించిన నిష్పక్షపాతం, ఆయన ప్రతిభను అభినందిస్తూ, ఆయన మృతిపట్ల గాఢమైన సానుభూతిని ప్రకటించారు.

అపర చాణక్యమూర్తి

అనంతపురం, మార్చి 28: రాజకీయ మహనీయుడు సాహిత్య, కళ, సాంఘిక రంగాలలోనూ సమగ్ర వికాసానికి కృషిచేసిన అపర చాణక్యమూర్తి శ్రీ కళా వెంకట్రావు అని తన సంతాప ప్రకటనలో మహుంగరపు శ్రీ అ. న్నా శ్రీ కళ్ళ ప్రశంసించారు వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని ఆశించారు.

వైద్యులకానికి తీరనిలోటు

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఆకస్మిక మృతి వైద్యులకానికి తీరనిలోటు అని విజయవాడనుంచి కనిపాక్ సభ్యుల పరిషత్తు సాధ్యక్షుల సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

మోసూల్ తిరుగుబాటు

నలుగురు సైన్యోద్యోగులకు మరణశిక్ష

మసూల్, మార్చి 28: ఇరాక్‌లోని మోసూల్‌లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న నేరానికి ఇరాక్ విప్లవ సైన్యాధికారులు నలుగురికి కాన్డాక్ ప్రజాన్యాయస్థానం నేడు మరణశిక్ష విధించినదని కాన్డాక్ రేడియో ప్రకటించినది.

ఆ నలుగురికి మరణశిక్ష అమలులో కార్పొరలుపై న్యాయస్థానం ఉత్తర్వు చేసినది. వారిపేర్లు: కర్నల్-పైలట్ అబ్దుల్లా వాజీ, కెప్టన్-పైలట్ ఖాసిం అజాని, లెఫ్టినెంట్-పైలట్ అహ్మద్ అజూర్, లెఫ్టినెంట్-పైలట్ అదల్ సాబర్.

వారు మోసూల్ విమాన సైన్య కేంద్రం అధిపతిగానున్న వాజీ నాయకత్వం క్రింద కాన్డాక్ రేడియో కేంద్రాన్ని మూసివేశారని, ఇరాక్ విప్లవ సంఘపు ప్రధాన కార్యాలయం, ఇరాక్ ఆకాశవాణి కేంద్రం, పోలీస్ స్టేషన్ మొదలైనవాటి స్వాధీనపరచుకున్నారని కాన్డాక్ రేడియో ప్రకటించినది. కమాండర్ కార్యాలయంపై వాజీ, ప్రధాని, పోలీస్ జనరల్ అబ్దుల్ కరీమ్ ఖాసిం మాట్లాడుచే అయన ప్రభుత్వాన్ని కూలద్రోయ వానికి పన్నిన కుట్రలో ఆ కలుగురికి సంబంధం ఉన్నది.

ఇరాక్ రాయబార కార్యాలయోద్యోగి రాజీనామా

లండన్, మార్చి 28: ఇరాక్ ఇరాక్ రాయబారకార్యాలయంలో సాంస్కృతికశాఖాధికారిగా ఉన్న శ్రీ రషీద్ ఎల్ కాజ్రీ తమకు కాజ్ నామా సమర్పించారని ముఖ్యప్రాత్యక్ష వార్తాసంస్థ ప్రకటించినది.

రెండవటి సమవారం ఇరాక్ రాయబారి శ్రీ సైల్ ఎల్ పమలాయి కాజ్ నామా ఇచ్చారు.

కావలెను

మా క్రింది శాఖలలో ఆంధ్రభాష, చిత్రకారత్వ, కాపరులు కాని స్వంతకాళ్ళపైన నిలబడగల స్థోమత కలిగిన కండక్టర్లు కావలెను,

తూరు-	పల్లు
1 కోరుకొండ	కూడ్లుగోకాలి
2 సంకలపాడు	కడప.
3 కార్యనమల్లి	బళ్లారి.
4. పాలకొండ	శ్రీకాకుళం.
5. తిరుమలకాళ్ళ	గుంటూరు

కావలెను

S.S.L.C. పాస్ (లేక) కాలేజీలో విద్యార్థి, విద్యార్థినులకు, పరిశ్రమిష్టులకు, తిన్నలవ్యక్తులకు, అసిస్టెంటు సేక్షనుమాస్టర్లకు, కైరోలెక్ అసిస్టెంట్లకు, టెలిఫోన్ ఆపరేటర్లకు, పని చేయుటకు శిక్షణ ఇవ్వబడును కెంబిల్ స్కూలర్ కిస్ కలవు. క్రొత్తవైనప్పటికి 25 సం పై బంధపలయును.

Principal, A T & W T College,
H O Pothurivarithota, Guntur
(or) A T. & W T. College,
B O Nazerpet, Tenali

దక్షిణ పూర్వ రైల్వే

1959 ఏప్రిల్ 1 నుండి రైల్వే రాయితీలలో మార్పులు

* రైళ్ల వేగములు హెచ్చింపుట
* అదనముగా రైళ్లు ప్రవేశపెట్టుట
* లోకల్ ట్రెయినులను పొడిగించుట
* అదనంగా స్లీపింగ్ బోర్డులు యేర్పాటుచేయుట

1959 ఏప్రిల్ 1 వ తేదీ నుండి ప్రవేశపెట్టు పాసింజరు టైమ్‌టేబిలులో, కొన్ని రైళ్లకు వేగము హెచ్చుచేయుటకు వీలైనది. అందులో ముఖ్యమైనవి యీ క్రింద తెలుపబడినవి మెయిల్ & ఎక్స్‌ప్రెస్ రైళ్ల - హౌరా-మద్రాసు మెయిలు హౌరాను 15.00 గంటలకు బదులుగ హౌరా-హైదరాబాద్-జనతా 16-20 గంటలకు బదులుగ-హౌరాముండి జయలంపేట పూరీ & కాంచి ఎక్స్‌ప్రెస్ రైళ్లవేళలలో మార్పులుండవు కాని పూరీఎక్స్‌ప్రెస్ వేగము హెచ్చింపబడినందున అది సుమారు 75 నిమిషాలు ముందుగా పూరీ చేరుకొనును. డౌన్ బొంబాయి-హౌరా మెయిలు హౌరా 11-15 గంటలకు చేరుకొనును. డౌన్ మద్రాసు-హౌరా మెయిలు 18-15 గంటలకు చేరుకొనును డౌన్ హైదరాబాద్-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ హౌరాకు 11-00 గంటలకు చేరుకొనును. డౌన్ కాంచి, పూరీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళలలో కొద్ది మార్పు వుండగలదు.

పాసింజరు (పెయిన్ సర్వీసులు; విలాస్‌పూర్ ఇండోర్ ఫాస్ట్ పాసింజరు విలాస్‌పూరును 10-07 గంటలకు బదులు ఇండోరుకు 15-30 గంటలకు చేరుకొనును. ఈ రైలు విలాస్‌పూరు అనుపూరు స్టేషనుల మధ్య కొన్ని స్టేషనుల ద్వారా పోవును తిరుగు రైళ్ళు 18-30 గంటలకు ఇండోరు బదులు, విలాస్‌పూరు నకు 19-15 గంటలకు చేరుకొనును

(ii) విలాస్‌పూరు-ఇండోర్ ఫాస్ట్ పాసింజరు కాకపోతే మార్పులు మొదలు తెలిపిన ప్రకారం చేయబడినందున, నెం 1BK&2 BK, విలాస్‌పూరు-కాట్నీ పాసింజర్లు రద్దుచేయబడును. వాని స్థానములో నెం. 3 BK&4 BK రైళ్ళు నడచును 3 BK విలాస్‌పూరును 21-30 గంటలకు బదులు 6-55 గంటలకు కాట్నీ చేరుకొనును. 4 BK కాట్నీ 21-25 గంటలకు బదులు, 7-10 గంటలకు విలాస్‌పూరు చేరుకొనును.

క్రొత్తగా రైళ్ల ప్రవేశ పెట్టుట: చిరిమిరినుండి కాకపోతే చేయుటకై విలాస్‌పూరు-అనుపూరు మధ్య క్రొత్తగా ఒక పాసింజరు రైలు ప్రవేశపెట్టబడును. అక్ రైలు 9-00 గంటలకు విలాస్‌పూరు బదలి చిరిమిరికరకు అన్ని స్టేషనులలో ఆగుచూ, అనుటకి 19-55 గంటలకు చేరుకొనును తిరుగు రైలు చిరిమిరిలో 07-46 గంటలకు బయలుదేరి అన్ని స్టేషనులలో ఆగుచూ, 17-30 గంటలకు విలాస్‌పూరు చేరుకొనును.

పెయిన్ సర్వీసు పొడిగింపు: నెం. S 46 డవున్ అక్కడుల్-హౌరా లోకల్ కారియనుండి బయలుదేరేట్లు పొడిగింపబడును. ఈ రైలు కారియనుండి బయలుదేరేట్లు పొడిగింపబడును. ఈ రైలు కారియనుండి 09-22 గంటలకు బయలుదేరి హౌరాకు 10-18 గంటలకు చేరుకొనును కారిలో అన్ని స్టేషనులలో ఆగును.

పెక్షనల్ కోచీలు విలాస్‌పూరు-అలహాబాద్ మధ్య 1-BK-/889 అండ్ 890/2 BK-ల కంట నడిచే 3 వ తరగతి కోచి, యిక మీద 84/889 మరియు 890/88 రెళ్ళ కంట నడచును

(ii) ప్రస్తుతం కాశా-ముఖేరు మధ్య 86/816/897/11 మరియు 12/898/815/87 ల కంట నడచుచున్న రెండు పెక్షనల్ కోచీలు-ఒక I, II, III వ తరగతుల కాంబోజిట్ మరియొకటి III తరగతి మాత్రమే గల కోచీలు-గంగానది వంతెన పూర్తిఅయి తెరవబడగానే, బరానివరకు యిరువైపుల పొడిగింపబడును. ఈ విషయం తూర్పురైల్వేవారు ప్రకటిస్తారు.

(ii) జాగపూరు-విలాస్‌పూరు మధ్య 822 డవున్ 821 అప్ రైళ్ల కంట ఆ తరువాత విలాస్‌పూరు-ఇండోరు పాస్టు పాసింజరు మెయిలు కంట పోతు రెండు పెక్షనల్ కోచీలకు బదులుగా, ఒక పెక్షనల్ కోచి (I, III తరగతుల కాంబోజిట్) మాత్రం నడుచును ఈ కోచీ 823 అప్ 824 డవున్‌కు తగిలింపబడి, విలాస్‌పూరు-ఇండోరు ఫాస్ట్ పాసింజరు రైళ్ల వేళలకు అందుకనట్లు మార్పు చేయబడినది.

రైళ్లరద్దు నెం 413 అప్ & 414 డవున్ కాశా-గా పాసింజరు కాశా ఖార్వ్వన్ జంక్షన్ మరియు గా మరకు మాత్రమే నడుచును. వికెట్ బుకింగ్ పనులకు తగిన వ్యవధి కలిగించుటకై యీ మార్పు శాస్త్రీయంగా విధి వేళ చేయవలసివచ్చినది

క్రొత్తగా రైళ్ల ఆగుస్థలాలు అప్ హౌరా-హైదరాబాద్ జనతా ఎక్స్‌ప్రెస్ బ్రహ్మపూర్, రూర్కెలాలో ఆగును తిరుగు రైలు రూర్కెలాలో మాత్రం ఆగును.

(ii) 828 అప్ కాశా గమలపద్ద ఆగును.

(iii) నెం. 817 అప్ హౌరా-పూరీ పాసింజరు, 825 అప్ ఖరగ్‌పూర్-జాజ్పేర పాసింజరు & 897 పూరీ-అసన్‌సోల్ పాసింజరు కాటోలో ఆగును.

రద్దుచేయబడిన హాల్టులు: రూర్కెలా స్టేషనుకు కోలూపూరీఎక్స్‌ప్రెస్ ఆగదు.

క్రొత్త వేళలు అందుకొనుట రైళ్ళన్నియు క్రొత్త వేళలను 1959 మార్చి 31 వ తేదీ అర్ధరాత్రి తరువాత అందుకొనును. వివరములు స్టేషను మాస్టర్లను ఎక్స్‌క్యూరీ ఆఫీసులలోను అడిగి తెలిసికొనవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఫాల్గున బ॥ అష్టమి 1959 సం॥ మార్చి 31 మంగళవారం సం॥ అష్టమి రా 6-1 మూల 10-47 వర్జ్యం 9-15 ల 10-47 వ వర్జ్యం 20-8 ల 21-48 వ.

బ॥ నవమి ఏప్రిల్ 1 బుధవారం బ॥ నవమి రా 8-9 పూ పు 10-11 వర్జ్యం 18-11 ల 19-47 వ.

ఆంధ్రపత్రిక

ఒకటవ పేజీ తరువాయి

నవరస తుల్యమైనదీ ఈ మనుషుల కోసం ఆ కొండలు నవ పేజీలవని

కవాలయిన కవితలకు; కవనానికి కొత్త (మహాకవనము)

విలంబనామ సం॥ ఫాల్గున బ॥ అష్టమి

మంగళవారము

టిబెట్ బీభత్సం

టిబెట్‌లో గత రెండు మూడు వారాలనుంచీ చెలరేగుతున్న కల్లోలం చివరకు పరమ భీభత్సంగానే పరిణమించింది టిబెట్ సేనలకూ, చైనా సేనలకూ మధ్య అక్కడక్కడ సంఘర్షణలు ప్రారంభమైనట్లు మాత్రమే మొదటవచ్చిన వార్తలు తెలియజేశాయి. పెద్దపట్టున చైనా సైనికబలాలను ప్రతిఘటించే శక్తి సామర్థ్యాలు టిబెట్‌కు లేవన్నది అందరికీ తెలిసిన విషయమే. చైనా బలప్రయోగానికి ఉపక్రమిస్తే టిబెట్ లొంగుబాటుకు అట్టే వ్యవధి పట్టదన్నదికూడా తెలిసినదే. పెకింగ్ ప్రభుత్వం చివరకు దౌర్జన్య ప్రయోగం ద్వారానే టిబెట్‌ను పాక్రాంతం చేసుకున్నది. టిబెట్‌కు నేపాల్, సిక్కిం, భూటాన్, భారతదేశాలతో వున్న సరిహద్దులపై చైనా ప్రభుత్వం దిగ్బంధ కార్యక్రమం అమలుజరిపి, లోలోపల పరిస్థితి అనుక్షణం విషమించి పోతున్నప్పటికీ అసలు విషయం బయటికి పొక్కకుండా కూడా చేసివేసింది. కొన్నివేలమంది బౌద్ధ భిక్షువులు చైనాసేనలతో యథాశక్తి వీరోచితమైన ప్రతిఘటన సాగించినట్లు, బౌద్ధ విహారాలమీదా, చివరకు దలైలామా నివాసభవనంమీదా శతఘ్నులు, విమానాలకు చైనాసేనలు పేలుడుపదార్థాలు వర్షించినట్లు వార్తలు వచ్చాయి గత మూడు నాల్గు రోజులుగా వచ్చిన వర్తమానాలు మరీ విషాదకరంగా వున్నాయనడంలో సందేహంలేదు టిబెట్ సరిహద్దులు దాటివెళ్లడానికి ప్రయత్నించే శరణార్థులను కాల్చి చంపివేస్తామని బెదిరించడమేగాక, దలైలామా ప్రభుత్వానికే పెకింగ్ ఉద్వాసనచెప్పివేసింది, పంచన్‌లామాకు పరిపాలనాధిపత్యం అప్పగించినట్లు అధికార ప్రకటనచేసింది. దలైలామాకు స్వస్తిచెప్పడం, పంచన్ లామాకు పట్టంగట్టడం చైనా మొదటినుంచీ కోరుతున్నదే టిబెట్‌లో తిరుగుబాటుప్రారంభమైందనే మిషమీద పెకింగ్ తనకు కావలసినవనిని ఈవిధంగా సాధించుకొనగలిగింది ఇకపైనా టిబెట్‌లో యథేచ్ఛగా తన పేలుబడి సాగించుకోవచ్చు. ప్రస్తుతం దలైలామా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని టిబెట్ తూర్పు సరిహద్దు దిశగా పారిపోతున్నట్లు మరొక వార్త ఏదేశంవెళ్లి ఈ టిబెట్ అధిపతి తలదాచుకుంటాడో తెలియదు

మొత్తంమీద టిబెట్‌లో చెలరేగిన ఈ దారుణ సంఘటనలన్నీ చివరకు టిబెట్ విషాద గాథగానే పరిగణింపబడి, టిబెట్ ప్రభుత్వం చైనా సార్వభౌమాధిపత్యాన్ని భంగపరచకపోవడానికి ప్రయత్నించిందనే అపోపణ అంతగా విశ్వసింపదగినది కాదు, ఆ ఆధిపత్యం చెలాయించడంలో పెకింగ్ ప్రభుత్వం అనుసరించిన నిర్దాక్షిణ్య విధానమే నిస్సందేహంగా స్థానిక అశాంతి రేకెత్తించివుంటుంది, ఈదౌర్జన్య విధానాన్ని ఎదుర్కొనే ఉద్దేశంతోనే తిరుగుబాటు ప్రారంభమైవుంటుంది. చైనా ప్రభుత్వం సహకారంతో, శాంతియుతంగా టిబెట్ వివాదాన్ని పరిష్కరించుకోలేక, ఈవిధంగా బలప్రయోగానికి దిగడం అతి ఘోరమైన విషయం పవిత్రమైన పంచశీలలో, పెకింగ్ విశ్వాసం ఏపాటిదో ఈవిషాద గాథవల్లనే స్పష్టపడుతున్నది పచ్చి నిరంకుశత్వంలో శాంతి సహనాలకు స్థానమెక్కడ? టిబెట్‌లో ఇంత ఘోరకలి సంభవిస్తుంటే ఇది మార్గంకాదని ప్రధాని నెహ్రూ పెకింగ్‌ను హెచ్చరించలేక పోవడం మరీ విచారకరమైన విషయము

విధ్యుక్త ధర్మం

మహాత్యాగి, ప్రజ్ఞాసంపన్నుడు, స్వాతంత్ర్యసమరమహాయోధుడు, పరిపాలనా దక్షుడు శ్రీ కళా వెంకటరావు మనకిక లేడు ఆంధ్రలో జన్మించి అఖిల భారత ఖ్యాతి గడించుకున్న మహావ్యక్తి ఆయన స్వగ్రామమైన ముక్కామలలో ఆదివారం ఉదయం వారి భౌతిక కాయం పంచభూతాలలో లీనమైపోయింది అయితే వారి ఖ్యాతి అజరామరమైనట్టిది. వీరిలాంటి ప్రజాసేవకులు బహు కొద్దిమంది మాత్రమే వుంటారు.

శ్రీ వెంకటరావుగారి సేవను, ప్రతిభను, చిత్తశుద్ధిని, ధైర్యసాహసాలను రాష్ట్ర ఉభయ శాసనసభలలో మంత్రులు, సభాపతులు, సభ్యులు ఐక్యకంఠంతో ప్రస్తుతించి తమ విధ్యుక్త ధర్మం నిర్వర్తించారు ఈ ప్రస్తుతించడంలో ప్రతిపక్ష, ప్రభుత్వపక్షాలనే భేదభావానికి ఎవరూ తావివ్వలేదంటే కీర్తిశేషులైన శ్రీ వెంకటరావుగారి ఎడల వారందరికీ వున్న అపార ప్రేమకు, అభిమానానికి అదే నిదర్శనమనే చెప్పవలసి వుంటుంది శ్రీ కళా వెంకటరావు అస్తమయంతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కళావిహీనమైందని శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు ప్రకటించిన అభిప్రాయంలో అతిశయోక్తి లేదనే అనిపిస్తుంది, ఒక్క శాసనసభ గాక, ఆంధ్ర రాజకీయ రంగమే కళారహితమైపోయిందే మోనని కూడా అనిపిస్తుంది.

రాష్ట్ర శాసనసభలో సంతాప తీర్మానం ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి పర్జించినట్లు శ్రీ వెంకటరావుది పరిపూర్ణమైన, విశుద్ధమైన జీవితం, ఆంధ్ర యువకులకు అత్యంత ఆదర్శప్రాయమైన జీవితం; జాతీయ ధర్మనిర్వహణం నిమిత్తం సలభై ఏళ్ల క్రితం జీవితం అంకితం చేశారు, ఆ పవిత్ర ధర్మనిర్వహణంలోనే, ఆనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, ప్రాణాలు అర్పించారు. కాంగ్రెస్ సంస్థపట్ల వారి భక్తి విశ్వాసాలు అంత అచంచలమైనట్టివి.

ఈ తరుణంలో కేవలం వారి సేవను, ప్రజ్ఞాప్రాభవాలను ప్రస్తుతించి జోహార్లు అర్పించి వంతమాత్రాన మనం మన కర్తవ్యం నిర్వర్తించిన వాళ్లము కాము రాష్ట్ర శాసనపరిషత్తులో డా॥ గోవిందరాజులు నాయుడుగారు చెప్పినట్లు శ్రీ వెంకటరావు పేరిట వర్ధిల్లే విధంగా వారి సేవను, ప్రజ్ఞాప్రాభవాలను భావితరాలవారికి తెలియజేయడం మన విధి రాష్ట్ర కాంగ్రెస్, ప్రభుత్వం ఈ ప్రతిపాదనను శ్రద్ధగా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో ఈ అభిప్రాయం ఒక కార్యరూపం ధరించేట్లు చూస్తారనీ, ఇందుకు విరివిగా ప్రజలసహకారం లభ్యమవుతుందనీ ఆశిస్తున్నాము.

దారిద్ర్య నిర్మూలన అధికోత్పత్తి

నిర్బంధకృషి కావాలని శ్రీమతి ఇందిర విజ్ఞప్తి

బొంబాయి, మార్చి 29: ఎలాంటి చిక్కులు ఎటువంటివి ఎదురైనప్పటికీ మనకంటే యశస్వి దృఢనిశ్చయంతో, అధికోత్పత్తికి దారిద్ర్య నిర్మూలనకు ప్రజలు పరోక్షంగా కృషిచేయాలని, కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ విజ్ఞప్తి చేశారు.

తాత్కాలిక సమస్యలను అధిగమించటానికి పార్టీ, తదితర విశేషాలకు స్వస్తి చెప్పి జాతీయతత్వం కృషిచేయవలసి ఉన్నదని, దక్షిణ బొంబాయిలోని పాపాటీపద్ద జరిగిన ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు యుద్ధసమయంలో జాతి యావత్తూ ఏవిధంగా ఏకత్ర అవుతుందో నేడు గూడా అట్లా ఏకత్రం కావాలన్నారు నగరంలోని మండల సంఘాలు తమకూలు చేసిన లక్షా ఒక్కరూపాయల మొత్తాన్ని ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా, శ్రీమతి గాంధీకి సమర్పించారు

జాగపూర్ తీర్మానాలు కొత్త కార్యక్రమాన్ని చేపట్టాలనేదంటూ మహాత్మాగాంధీ, కాంగ్రెస్‌గూడా, దేశంలో బీదసాదల సముద్ధరణకు సహకార పంథా ఒక్కటే శరణ్యమని లోగడ స్పష్టంచేసి ఉన్నారన్నారు

సహకార సద్యంతైనా కనీస కాంగ్రెస్ వారందరూ కూలంకషంగా కాంగ్రెస్ చేసిన తీర్మానాన్ని చర్చించి ఉన్నారనీ, పార్టీ ఆమోదించిన యీ తీర్మానాన్ని ఎవరైనా ప్రతిఘటిస్తే, వారికి కాంగ్రెస్‌లో స్థానం లేదనీగూడా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్పష్టం చేశారు

సేవాసహకార ఉద్యమం

ప్రదేశ్ కాంగ్రెస్‌చే ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 29: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇవ్వాళ ఇక్కడ సమావేశమై జంటనే రాష్ట్రవ్యాప్తంగా సేవాసహకార సంఘాల ఏర్పాటుకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నాగపూరు కాంగ్రెసు తీర్మానాన్ననుసరించి సేవాసహకార సంఘాల నిర్మాణం విషయంలో కాంగ్రెసు కార్యవర్గ తీర్మానమును కూర్చిస్తూ సేవాసహకార పుణ్యమం వ్యాప్తికిగాను పదకొండుమంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షుడుగా ఉండే ఈ ఉపసంఘంలో సర్వశ్రీ వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డి, సహకారమంత్రి మెహిదీనవాజ్ జంగ్‌లు కూడ సభ్యులుగా వున్నారు.

సభ్యప్రారంభంలో శ్రీ రంగారెడ్డి రాష్ట్రంలో స్థితిని సమీక్షించి, నాగపూర్ కాంగ్రెసు తీర్మానాల ప్రాముఖ్యతను వివరించారు

ఇటీవల కాంగ్రెసు కార్యవర్గములో పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, అధ్యక్షుడు, కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్న శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి సమావేశానికి అక్కడ జరగినవనిని వివరించారు

ఏప్రిల్ నెలాఖరున ఖమ్మంలో జరిగే రాజకీయ మహాసభకు సంబంధించిన తీర్మానాలను ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి ఏప్రిల్ 5-వ తేదీలోగా పంపాలని కార్యవర్గం సభ్యులను కోరింది

40 వేల చ॥ మైళ్ల ప్రాంతం ఆక్రమణ

కాలింపాంగ్, మార్చి 30: టిబెట్‌లోని మొత్తం కాలుగు లక్షల చదరపు మైళ్ల విస్తీర్ణంలోను దాదాపు 30-40 వేల చదరపు మైళ్ల మేర విప్లవకారుల పూర్తి ఆధీనంలో ఉన్నదని యిక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది ఈశాన్య ప్రాంతంలోని లోడ్‌జాంగ్, నైఋతిభాగంలోని నంగ్‌కల్లాల మధ్య ప్రాంతం వీరికి స్వాధీనం అయింది

ఈ తిరుగుబాటుకు పూర్వమే ఖంపాలు కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొనియున్నారనీ యిప్పుడు విప్లవకారులు తమ పరిస్థితిని పటిష్ఠం చేసుకొన్నారనీ యీ వర్గాలు తెలియజేశాయి

ఉత్సవాలు

శ్రీశైలం, మార్చి 29 శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల వసంతోత్సవ ఉగాది ఉత్సవాలు ఏప్రిల్ 5నుంచి 24 వరకూ జరుగుతవి.

దలైలామా పరారీ

(1 వ పేజీ తరువాయి)

కొలాకు పర్యటకు సమీపంగల టిబెట్ ప్రజలతో ఎంతో పాటుపడుతూ ప్రధర్శిస్తూ, అమెరికా విదేశాంగశాఖ పేర్కొన్నట్లు ప్రకటన చేసింది.

టిబెట్ వేర్పాటు సమస్య, స్వాతంత్ర్యాన్ని ధ్వంసంచేయటానికి, వారి సంస్థలను కమ్యూనిస్టుమయం చేయటానికి పెకింగ్ ప్రభుత్వం కుట్రపన్నిందని విదేశాంగశాఖ తెలియజేసింది

టిబెట్‌వారి రాజకీయ స్వతంత్రాన్ని మన్నిస్తామని 1951 ఒప్పందంలో చైనా యిచ్చిన హామీని, ప్రస్తుతచర్య పూర్తి విరుద్ధమనీ, దలైలామా అక్షికారాన్ని రద్దుచేసి, టిబెట్‌లో సెంట్రలైజేషనను నెలకొల్పటం లాంటి విషయాన్ని స్పష్టంచేస్తున్నదనీ ప్రకటనలోఉంది

టిబెట్ ప్రజల సమ్మతిలేకుండా కేవలం విదేశీప్రమేయంతో దలైలామాను తొలగించినట్లు తెలుస్తూనే ఉంది

గత మే నుంచి టిబెట్‌ను బలవంతంగా ఆక్రమించేయాలని కమ్యూనిస్టులు యత్నిస్తున్నట్లు యీ టీకలు చేసిన ప్రకటనలో చైనా ఆరోపించింది కనీసం 20 వేలమంది టిబెట్ వేర్పాటువాదులు తమపై కత్తులు దూస్తున్నారని చైనా యత్నిస్తే చెప్పకొన్నారు టిబెట్ సైన్యం యాత్రతూ యీ ప్రతిఘటనోద్యమంలో చేరిపోయిందనిగూడా వారు తెలిపారు? అని అమెరికా విదేశాంగశాఖ పేర్కొన్నది

చైనా స్వంత వ్యవహారం: రష్యా ప్రతివివరణ

లండన్, మార్చి 29: టిబెట్ సంఘటనలు కేవలం కమ్యూనిస్టు చైనా అంతరంగిక వ్యవహారమేనని మాస్కో రేడియో ప్రకటించింది

టిబెట్ విప్లవం రష్యావ్యాఖ్యానించటం యిదే ప్రథమం

ఇది సామ్రాజ్యవాదుల చర్య అని పేర్కొంటూ, పాశ్చాత్యదేశాలు ముఖ్యంగా అమెరికా, టిబెట్ తిరుగుబాటుదారులనుసరించి కన్నీరు కారుస్తున్నదని యీ రేడియో పేర్కొన్నది

ప్రచ్ఛన్నయుద్ధం అంతరించటానికి అవకాశం గోచరిస్తున్న యీ తరుణంలో, పాశ్చాత్యదేశాలు చైనాపై విరుచుకుపడటం ప్రపంచ శాంతి ఉద్విగ్నం కావటానికి తోడుపడ అవుతుందని మాస్కో రేడియో హెచ్చరించింది.

విప్లవకారులు దలైలామా అపహరణ

హాంకాంగ్, మార్చి 29: టిబెట్ వేర్పాటు ఆధ్యాత్మికనాయకుడు దలైలామా, చైనా సైనికదళాలు చేరిపోవటానికి సంతకాలుజరుగుతూఉండగా తిరుగుబాటుదారులు, ఆయనను ఎత్తుకొని పోయారని కమ్యూనిస్టుచైనా, నేటి రాత్రి ప్రకటించింది

పారిన లోకారాష్ట్రానికి తీసుకొనిపోయారు ఇది లాసాకు దక్షిణంగా ఉన్న ఒక పర్వతప్రాంతం దలైలామా మార్చి 17 న లాసానుంచి అదృశ్యమైన తరువాత ఆయన జాడనుగురించి వివరాలు తెలియటం యిదే మొదలు

దలైలామా అపహరణకు పూర్వం, ఆయనకు, చైనా రాజకీయ అధికారి జనరల్ తన్‌కొవ్‌కూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలనుగూడా నవచైనా వార్తాసంస్థ విడుదలచేసింది.

టిబెట్ సమస్య శాంతియుత పరిష్కారం

నెహ్రూ ప్రధాన శిలువ్ లుఖాంగ్యా కృషి

న్యూఢిల్లీ, మార్చి 29 టిబెట్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించటంలో ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకోటానికిగాను, కాలింపాంగ్, డార్జిలింగ్ ప్రాంతాల్లో నివసిస్తున్న టిబెట్ వేర్పాటువాదులు నేడిక్కడికి వచ్చారు

ఈ బృందానికి మాజీ టిబెట్ ప్రధాని శ్రీ లిలుప్ లుఖాంగ్యా నేతృత్వం వహిస్తున్నారు తాము యిక్కడుండి ఏమి చేయవలసిందీ, శ్రీ నెహ్రూతో సంప్రదించి, ఆయన సలహా తీసుకునే నిమిత్తం, ప్రధానిని కలుసుకోవాలని వీరు ఆలోచిస్తున్నారు

శ్రీ నెహ్రూతో గోప్యత లేకుండా మాట్లాడుతూ శ్రీ కె. కె. బసు సాయాన్ని వీరు కోరినట్లు తెలుస్తున్నది కుమారి బసూ నేటి సాయంత్రం ప్రధానిని కలుసుకొన్నారు.

టిబెట్ పరిస్థితిని గురించి ఆందోళన వ్యక్తంచేస్తూ, మహాబోధి సంఘం న్యూఢిల్లీలోని చైనా రాయబారి శ్రీ పాన్ సూలీకి ఒక లేఖ వ్రాసింది

ప్రార్థనానంతరం, టిబెట్ బృందం నాయకుడు శ్రీ లిలులుఖాంగ్యా ఒక సమావేశంలో ప్రసంగిస్తూ దేవుడంటే భయపడేవారంతా ముఖ్యంగా భారతీయులు, టిబెట్‌లో చైనీయులు జరుపుతున్న దురాగతాలను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు

శ్రీ లుఖాంగ్యా 1949 నుంచి 1954 వరకు టిబెట్ ప్రధానిగా పనిచేశారు టిబెట్‌లో నేడు జరుగుతున్న పోరాటం, అసంతృప్తులైన ఎవరో కొందరు తెలబారు లేదనీసిన తిరుగుబాటు లేదనీ చైనా పాలనమంచి స్వతంత్రం కావటం కోసం యావన్మంది టిబెట్ దేశీయులూ పాల్గొన్న జాతీయ పోరాటమనీ తెలియజేశారు.

అశోకవిహార విజ్ఞప్తి

బొంబాయి, మార్చి 29: ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు, పూర్వ మంత్రి యశ్వంత్ తిరిగి ప్రముఖంగా విమర్శకులుగా పరిణమించడంతో దేశంలో అందరిదృష్టి, వ్యవసాయ రంగంపైన పారిందవలసిన అవసరం ఏర్పడింది వ్యవసాయాభివృద్ధి ప్రణాళికా స్వరూపం ఏవిధంగా ఉండాలన్న ప్రాథమిక విషయంపైనే జాతీయ వాదాలు ప్రారంభమయ్యాయి అన్ని వర్గాలనుండి సత్వర వ్యవసాయాభివృద్ధికి పరిష్కార సూచనలు వచ్చాయి దేశంలోని అర్థికశాస్త్రజ్ఞులందరూ తలాఒకవిధంగానూ సలహాలిచ్చారు. పేరిలో కొంతమందికి భూసంస్కరణల అవసరమే గోచరింపదు ఏ మార్పు చేసినా ప్రస్తుత పరిస్థితి మరింత విషమిస్తుందని వేరే భయం వేరే వారికి సంపూర్ణంగా వ్యతిరేకతను చూపేవారు, ఇంకొకవర్గమున్న వ్యవసాయ స్వరూపాన్ని సంపూర్ణంగా మార్చివేసి ఏవో సరికొత్త మార్పులను తీసుకరాక పోతే అసలే విషమ పరిస్థితిలోనున్న ఆహార సమస్య ప్రమాదిస్తుందని హెచ్చరిస్తున్నారు అయితే ఈ పరస్పర విరుద్ధవాదాలు సమస్య మధ్యేమార్గాన్ని అనుసరించేవారు చాలామందున్నారు పరిస్థితులను గమనించి, క్రమంగా మార్పులు చేసి భారతీయ వ్యవసాయాన్ని సక్రమ పంథాలో పడిపించడమే వీరి ప్రధానోద్దేశం

ఈ పరిస్కార మార్గాన్ని అన్ని వర్గాలవారు అంగీకరించి తమ తమ అభిప్రాయాలను ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంకు ముందు పెట్టడమే సరైనదని అభిప్రాయపడుతున్నారు

ఈ పరిస్థితులలో హిందూ మహాసభ కార్యదర్శి, ఈ టిబెట్టు సమస్యను మనిలో కదపవలసిందిగా కోరుతూ, హిందూమహాసభ కార్యదర్శి శ్రీ దేవేంద్ర కమల్ నేడు ఒక ప్రకటన చేశారు

టిబెట్టు పోరాటాన్ని ప్రధానమంత్రి మనిపూసే మూసేయమని చేయజూడారని, ఇప్పుడు మనం టిబెట్టును బలపరచక పోతే, అవకాశం ఏర్పడ్డప్పుడు మనకు సహాయం చేసేందుకు ఎవ్వరూ రారని గూడా ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

అదోని పట్టణానికి తుంగభద్ర నీరు

తాత్కాలిక పథకానికి ప్రభుత్వం మంజూరు

హైదరాబాదు, మార్చి 29 అదోని పట్టణానికి అదనంగా నీరు సరఫరాచేసే నిమిత్తం ప్రభుత్వంతాత్కాలిక చర్యగా తుంగభద్ర దిగువ కాలువ నుండి అదోని చెరువుకు నీరు సరఫరా అయ్యేపథకమును మంజూరు చేశారు.

శ్రీ బస్సున్నకు సమాధానం ఇస్తూ ఈవేసవిలో అదోనికి నీటి ఇబ్బంది లేదనీ స్థానికపాలన మంత్రి శ్రీ డి సంజీవయ్య చెప్పారు.

రాయూరు తాలూకా రైతులకు సహాయం

రైతుసంఘ కార్యదర్శి విజ్ఞప్తి

రాయూరు, మార్చి 29 రాయూరు తాలూకాలో ఈవిడు అదనులో వానలు లేక పెట్టబడులు దెబ్బతిన్నవి కనుక పశుకాలంలో రైతులకు తగుసహాయం చేయవలసినదిగా ప్రభుత్వానికి తాలూకా అఖిలపక్ష రైతుసంఘం కార్యదర్శి శ్రీ కె. గుర్నేశ్వరరావు విజ్ఞప్తి చేస్తున్నారు పైదారం, బాణంకి, రాయూరు ఫీర్కాలలో కొన్ని గ్రామాలలో వర్షాధారపు పెరువులకింద పంటలు పూర్తిగా ఎండిపోయినవని ప్రకటనలో వివరించారు.

విజయవాడ నియోజకవర్గంలో పాదయాత్ర

పట్టణకాంగ్రెసు నిర్ణయం

విజయవాడ, మార్చి 26: విజయవాడ శాసనసభ రెండు నియోజకవర్గాలలోనూ ఏప్రిల్ 5 నుంచి 18 వరకూ పాదయాత్ర జరపాలని ఈరోజు 28 న జరిగిన పట్టణకాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో తీర్మానించారు శాసన సభ్యుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి అధ్యక్షత వహించారు మే నెలలో కాంగ్రెసు కార్యకర్తలకోసం శిక్షణ శిబిరాలను ఏర్పాటు చెయ్యాలని తీర్మానించారు

చెరుకుపల్లి ప్రాంతంలో వేరుసెనగపంటకు దెబ్బ

చెరుకుపల్లి, మార్చి 29: ఈ ప్రాంతంలో పరిశోధనలు కాగానే మూగాణి ధూళులలో వేరుసెనగ వేస్తూంటారు. ఈయేడు నీటిసరఫరాలేనందున తరుణంలో పైరు దెబ్బతిన్నదని దిగువడి రైతులు నష్టపడవలసి వచ్చినది

(స్వ వి.)

సహకార సేద్యం ఎంతవరకు లాభకరం?

శ్రీ బులుసు వేంకటసుబ్బారావు

ప్రభుత్వ సంబంధ ప్రయోగాలతో కాలం వరకు పరిష్కృతమైన అభిప్రాయాలు తిరిగి తలెత్తి క్రమంగా విమర్శకులుగా పరిణమించడంతో దేశంలో అందరిదృష్టి, వ్యవసాయ రంగంపైన పారిందవలసిన అవసరం ఏర్పడింది వ్యవసాయాభివృద్ధి ప్రణాళిక స్వరూపం ఏవిధంగా ఉండాలన్న ప్రాథమిక విషయంపైనే జాతీయ వాదాలు ప్రారంభమయ్యాయి అన్ని వర్గాలనుండి సత్వర వ్యవసాయాభివృద్ధికి పరిష్కార సూచనలు వచ్చాయి దేశంలోని అర్థికశాస్త్రజ్ఞులందరూ తలాఒకవిధంగానూ సలహాలిచ్చారు. పేరిలో కొంతమందికి భూసంస్కరణల అవసరమే గోచరింపదు ఏ మార్పు చేసినా ప్రస్తుత పరిస్థితి మరింత విషమిస్తుందని వేరే భయం వేరే వారికి సంపూర్ణంగా వ్యతిరేకతను చూపేవారు, ఇంకొకవర్గమున్న వ్యవసాయ స్వరూపాన్ని సంపూర్ణంగా మార్చివేసి ఏవో సరికొత్త మార్పులను తీసుకరాక పోతే అసలే విషమ పరిస్థితిలోనున్న ఆహార సమస్య ప్రమాదిస్తుందని హెచ్చరిస్తున్నారు అయితే ఈ పరస్పర విరుద్ధవాదాలు సమస్య మధ్యేమార్గాన్ని అనుసరించేవారు చాలామందున్నారు పరిస్థితులను గమనించి, క్రమంగా మార్పులు చేసి భారతీయ వ్యవసాయాన్ని సక్రమ పంథాలో పడిపించడమే వీరి ప్రధానోద్దేశం

ఈ పరిస్కార మార్గాన్ని అన్ని వర్గాలవారు అంగీకరించి తమ తమ అభిప్రాయాలను రిజర్వ్ బ్యాంకు ముందు పెట్టడమే సరైనదని అభిప్రాయపడుతున్నారు

హింసాత్మకంగా సమకార వ్యవసాయ ప్రణాళికలనంతో గొప్పమార్పు రేగలదు. సమష్టిగా వ్యవసాయం చేయడంవలన ఈ సమష్టి కృషివలన లాభాలు అందరికీ ఆశయం కనక ప్రజలలో ఒక విధమైన సహకార అవసరముంది సహకారాభివృద్ధికి ఈ పరస్పర సహకార భావం అతిముఖ్యమైనది గ్రామములో ఒకే అభ్యంతరంతో కృషిచేస్తారు అందరు కలసి పని చేయడంవలన పారిలోని పాత్రుత్తులు మరచి సోదరభావం ఉత్పన్నం కాగలదు రాజకీయరంగ ఈ విధానం-పెట్టుబడిదారీ సాంఘిక పద్ధతి అందరి మనసులలో ఇరుకుపోయిన స్వార్థభావం అని నిందింపబడింది ఇటు పెట్టుబడిదారీ విధానంలోని వ్యక్తి స్వాతంత్ర్యం, అటు సామ్యవాద పద్ధతిలోని సామూహికత్వం ఈ మాదిరి పద్ధతిలో ఉన్నాయి గ్రామములో ఒక్క సంఘం కాకపోవడంవలన వారికి రాజకీయ యంత్రాంగంలో పలుకుబడికి అంతే కాకుండా సమష్టి భావం వలన తీవ్రమైన రాజకీయకక్షలు మనుమరిపోయి స్వేచ్ఛ, సమతలతో కూడిన గ్రామ రాజ్య నిర్మాణం జరగగలదు

సాంఘికంగానూ, రాజకీయంగానూ లాభదాయకమైన ఈ సహకార విధానం, అర్థికంగా కూడా అత్యంత ప్రయోజనకారి. వ్యవసాయం పుష్కలమవుతుంది ఆటంకమైనద్రవ్యసమస్య ఈవిధానంలో సమసిపోతుంది సహకార క్షేత్రంపైన పెట్టుబడి పెట్టేది ఒక్క వ్యక్తికాదు సంఘమే పెట్టుబడి పెడుతుంది కాబట్టి ఈ పెట్టుబడి కాబ్యత సంఘం పేరనపడి అందరి వ్యక్తులపైన విశేషంగా విరుచుకపడుతుంది. గ్రామ ప్రజలంతా ఒక ప్రభుత్వాధీనం పొందినట్లవుతుంది. సంఘర్షణలకు గారాలబ్బాయిగా ప్రభుత్వం అర్థికసహాయం చేయగలదు. వ్యవసాయాభివృద్ధికి మూలకారణమైన సహకార పరిశ్రమలను జాలాముండి కలిపి కొనసంబంధ జాటి వ్యయభారం వ్యక్తిగతంగా చాలా స్వల్పమైపోతుంది. ఈ కారణంగా పడకరాలున్న ఒక వ్యవసాయదారుడు ఒక ట్రాక్టరును కొనాలంటే రెండు చిక్కులు వస్తాయి ఒకటి అంత ఖరీదును అతడొక్కడే భరించాలి తనకంటే పూర్ణమైనదనడమేగాక అంత వ్యయంతో క్రయంచేయ యత్నించినా దక్కే పని కాదు. అందరూ కలసికొనడంవలన ఈ రెండు సమస్యలకూడ అతిసులభంగా తొలగిపోతాయి. ఇదేవిధంగా అధిక ఫలదాయకమైన ఎరువును వాడవచ్చును. వ్యవసాయంలో పరిశోధనలు సల్పిన నిపుణులను పదిమందికలసి నిరీక్షించేటట్టు చేయవచ్చు. పేటన్నింటికన్న ముఖ్యమైన ప్రయోజనం ఒకటుంది ఒక పేదకుటుంబంలో జనాభా భారంవలన వ్యవసాయ క్షేత్రాలు క్రమక్రమంగా ఖండఖండాలుగా విభజింపబడతాయి. ఆ మధ్య బెంగాలీ రాష్ట్రంలో ఒక అధ్యయనాన్ని పదిహేనుమంది జాతకులు పంచుకొన్నారట! దీనికి పాయంగా అడసంతతికిగూడా వీరాస్తి క్రమంలో పాటా ఇచ్చి కష్టపడి ఎన్ని ముక్కలు ముక్కలుగా విభజింపబడుతుందో చెప్పక్కరలేదు. ఈ విధంగా సమక్రమంగా ఎందుకూ పనికిరాని సమక్రమంగా తరుచూరకపడ్డ వ్యవసాయానికి తీరనిష్టమైన జాటిల్లుతున్నది. ఇది న్యాయమనుకూలమే కనక ప్రభుత్వం వివిధమైన ప్రయోజనం పెట్టుకొనవానికి వీలులేకపోతున్నది ఇట్టి క్లిష్టపరిస్థితి నంతను సహకార వ్యవసాయంవలన పరిష్కృతం చేయవచ్చును క్షేత్రం ఎన్ని పాటాలుగా విభాగింపబడినప్పటికీ సమష్టిగానే వ్యవసాయం చేయ జరగడంవలన క్షేత్రం విచ్ఛిన్నతలన కలిగే తీవ్ర అవస్థలను తొలగించేయవచ్చును ఇదేకాక సమష్టి వ్యవసాయంవలన అనేక ఇతర లాభాలున్నాయి సమష్టి కృషివలన వచ్చిన పంటను విక్రయించేటప్పుడు, ధరను నిర్ణయించడంలో వ్యవసాయదారులకు తగినంత పరపతి వుంటుంది. అందరూ సమష్టిగా అమ్మకాలవలన బారీ ప్రత్యేక వ్యక్తికన్న ఎక్కువ బేరాల్ నిర్ణాయకశక్తి (Bargaining Power) ఉంటుంది. దీనివలన కొనుగోలుదారులకు తన ఇష్టమైన ధరలను రైతులపై బలవంతం లేదు. ఇదేవిధంగా, ఎరువులు, ప్రాథమిక వస్తువులు, యంత్రాంగం మొదలైన వాటిని కొనడంలో కూడా వ్యవసాయదారులకు కొన్నివిధమైన అధికత్వాలభిస్తుంది. ఋణాలకు పొందడంలో కూడా సమాజమంతా ఒకటై నిలబడడంవలన వారికి పరపతి పెరిగి, తరతరాలుగా వ్యవసాయవర్గాన్ని పీడిస్తున్న గ్రామ వడ్డీవ్యాపారస్తుల అవసరం తగ్గి, అభివృద్ధియైన మైన సహకార పరపతిసంఘాలద్వారా వీరి పనులు సాగుతుంది. [సశేషం]

లేఖలు

చేనేత సహకార సంఘాలకు అప్పులు

అయ్యా! నెస్సు ప్రణాళికలందు ప్రాథమిక చేనేతసహకార సంఘాలకు మొదట ప్రభుత్వం సహకారి పెట్టుబడి అప్పులనుయిస్తూవచ్చింది కానీ 1957-58 లో మాత్రము రిజర్వ్ బ్యాంకు నుండి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ద్వారా ఇవ్వడం ప్రారంభించారు లోగా ప్రభుత్వంవారు యిచ్చిన అప్పులు 10 సంవత్సరాల వాయిదాలో తీర్చుకోవడానికి అవక

మదరాసు పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం కొత్త భవనాన్ని (మౌంట్ రోడ్‌లో) మార్చి 28 న కేంద్రరవాణా శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభోత్సవం చేశారు. పక్కలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తున్న వీటి ఫొటో.

భూమి శిస్తు సంస్కరణ

అనంతరామశాస్త్రి సంఘం సూచనలు

హైదరాబాదు, మార్చి 29. క్రమపద్ధతి భూమి శిస్తు విధింపు విధానమునకు ప్రత్యామ్నాయంగా కాలం విలువను బట్టిగాని, భూమి విలువనుబట్టిగాని పన్ను విధించడం వీలుపడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన భూమిశిస్తు సంస్కరణల సంఘం అభిప్రాయపడ్డారు.

అయిదుగురు సభ్యులతో రిటిమ్యూ బోర్డు సభ్యుడు శ్రీ కె. యస్. అనంతరామన్ అధ్యక్షుడుగా నియమించిన ఈ సంఘంవారు తమ ఏకగ్రీవ నివేదికను జనవరిలో ప్రభుత్వానికి సమర్పించారు.

రాష్ట్రంలో అమల్లోవున్న వివిధ రకాల భూమిశిస్తు విధానములను పరిశీలించి ఒకే తీరుగా తీసుకొనివచ్చుటకు వీలుగా సిఫార్సులు చేసే నిమిత్తం ప్రభుత్వం ఈ సంఘాన్ని నియమించారు.

పంటలపై విక్రయం పన్ను విధింపు ఇప్పటి భూమిశిస్తుకు ప్రత్యామ్నాయం కాజాలదని సంఘం వారు చెప్పారు. అదేవిధంగా వ్యవసాయ ఆదాయం పన్ను విధింపుకూడ భూమి శిస్తుకు ప్రత్యామ్నాయం కాకపోగా పాధ్యతయు, అవరణ యోగ్యమైనది కాదని అన్నారు. పంట ధరలనుబట్టి అందులవారీ శిస్తు విధింపుకుకూడ సంఘం వారు సుముఖంగా లేరు.

భూమి శిస్తును మొత్తం పంటలో భాగంగా కాక నిశ్చితపంటమీద నిర్ణయించాలని సిఫార్సుచేశారు. పశువుల నిర్వహణఖర్చును, పశువులు, వ్యవసాయ పరికరాల తరుగును లెక్కకట్టి మొత్తం పంటలో మినహాయించి నికరపంటను లెక్కించాలని సూచించారు.

ఒకరైతులు, ఒక ప్రభుత్వానికి, ఒక ప్రయోజనంకోసం పన్ను వెచ్చిస్తున్నప్పుడు అది ఆసేక రూపాలుగా కాకుండా ఒకటిగావుంటే ఖర్చులుతగ్గి సౌకర్యంగా వుంటుందని సంఘంవారు భావించారు.

మెరక శిస్తులు: 5 దేళ్ళకొకసారి మార్పు

ఆంధ్ర, తెలంగాణాలలో నీటి సరఫరాలేని మెరకభూమి శిస్తులలో ఎక్కువ తేడాలు లేవు కనుక మదరాసు భూమి శిస్తు సంస్కరణల సంఘం ఈ విషయంలో సిఫార్సులు ఏమీ చేయకుండా మెరక శిస్తును అయిదేళ్ళకొకసారి ధరలనుబట్టి, వ్యవసాయ పరిస్థితులనుబట్టి సంస్కరిస్తే చాలునన్నారు. ఈ సంస్కరణ పంచవర్ష ప్రణాళికలకుఅనుగుణంగా జరిగితే బాగుంటుందన్నారు.

తెలంగాణాలో మాగాణి భూములకు విధిస్తున్న స్టాండర్డు అసెస్ మెంటును రద్దుచేసి, నీటి తరువాతీ, మాగాణి శిస్తులను పెంచుతూ వున్న చట్టాలను అందుకు అనుగుణంగా ఎత్తివేయాలని చెప్పారు.

సర్‌ఛార్జీమీద సెస్సు విధింపు వీలు లేకుండా 1957 సంవత్సరపు లాండ్ రెవిన్యూ సర్‌ఛార్జీ చట్టమును మార్చాలని కూడా సంఘంవారు సిఫార్సు చేశారు

వాణిజ్య పంటలు

యకరాల వారీగా వాణిజ్య పంటలకు పన్ను విధింపు అనేక చిక్కులకు కారణమౌతుందని భావించి ప్రస్తుతం వాణిజ్య పంటలకు విధిస్తున్న ప్రత్యేక పన్నును రద్దుచేసి దాని, సాధారణ వాణిజ్య పంటలను రెండు తరగతులు అయ్యే వస్తువులపై కొనుగోలు పన్నును వీలుగా పెంచాలని సంఘం సూచించారు.

స్థానిక సంస్థలకు ప్రధాన ఆదాయ మార్గాలుగా వుంటున్న ఆంధ్రలోని భూమి పన్నును, తెలంగాణాలోని స్థానిక పన్నులను వుంచాలని సిఫార్సు చేశారు

విద్యా సెస్సువల్ల వచ్చే ఆదాయం వ్యవసాయదార్లు క్రిందగాక ఇతరుల క్రింద కూడా ఖర్చు అవుతున్నందున దానిని కేవలం వ్యవసాయదారులనుండే వసూలు చేయటం న్యాయంగాదనీ, అందువలన కొన్నవసాయే తరుల మీద కొత్తగ పన్ను వేయటమో లేదా ఆంధ్రలో విధిస్తున్న విద్యా సెస్సును రద్దుచేయటమో చేసి అందరి మీదపడే పన్నును విధించి విద్యకు ఖర్చుపెట్టాలని సంఘం వారు సిఫార్సు చేశారు

ఇకముందు ధరలను బట్టి మార్పులు జరుగవలసినందున సెటిల్ మెంటు, రీసెటిల్ మెంటులు అవసరం లేదన్నారు అయితే ప్రతి పదేళ్ళకొకసారి ధరలను బట్టి శిస్తువిధింపు నిర్ణయం కావలసినందున వివిధరకాల భూములలో ఉత్పత్తిఖర్చులుగూర్చి సమాచారం పరిశీలన జరిపించాలని సూచించారు.

కొండజాతులు ఇతరప్రాంతాలవారి స్థాయికి వచ్చేవరకు కొండప్రాంతాల్లో ఇప్పుడు అమల్లోవున్న పద్ధతిని కొనసాగించాలనీ, గ్రామోద్యోగుల విచారణ సంఘం సూచించినట్లు ప్రతి రైతుకు ఒక పాస్‌బుకు పుస్తకం ఇవ్వాలని అన్నారు

సంక్రాంతి వెళ్లినతర్వాత శిస్తు వసూలు

భూమిశిస్తు వసూలు సంక్రాంతి పండుగ వెళ్ళినతరువాతనుంచి ప్రారంభించాలని చెప్పారు.

ఇకనుంచి ఇరిగేటెడ్ భూములకు శిస్తును భూమి సారమునుబట్టి, నీటి సరఫరానుబట్టి నిర్ణయించాలన్నారు నీటితీరువా నిర్ణయం భూమిబలం, నీటి సరఫరా సౌకర్యం, సరఫరాకాలం, రైతుల పోషణనుబట్టి జరగాలన్నారు

చెరువుల ప్రమాణాన్ని ఎక్కువచేసి నీటి జలపరిశోధన జరిగేవరకు అనాలోచితంగా వర్షాధారపు చెరువులక్రింద ఆయకట్టును పెంచకూడదనీ, నీటి సరఫరా ఎంతముఖ్యమో మురుగు పోవటం కూడా అంతఅవసరమనీ అంగువలన మురుగుసౌకర్యాలను భూమి అభివృద్ధి కార్యక్రమంక్రింద అమలు జరపాలనీ సూచించారు వాని క్రింద అయ్యే ఖర్చుతో కొంత ప్రయోజనం పొందే వారినుండి వసూలుచేయవచ్చన్నారు.

ప్రాంతంవారీగా పంటల స్వరూపం నిర్ణయించాలనీ, తుంగభద్ర ప్రాజెక్టు క్రింద జరిగినట్లు నాగార్జున సాగర్ ప్రాజెక్టుక్రిందకూడా పంటలస్వరూపం నిర్ణయించాలనికూడా భూమి శిస్తు సంస్కరణల సంఘం సూచించారు.

పాకిస్తానుకు అమెరికా జెట్ బాంబర్ల సరఫరా

త్వరలో ప్రారంభమవుతుందని ప్రకటన

కరాచీ, మార్చి 29: అమెరికా త్వరలోనే 'బి-57' రకం జెట్ బాంబర్ విమానాలను పాకిస్తానుకు సరఫరా చేయ ప్రారంభిస్తుందని, బాంబర్ల సరఫరా కార్యక్రమం వచ్చే ఏడాది మధ్యలో పూర్తి అవుతుందని పాకిస్తాన్ విమానబలాధిపతి ఎయిర్ మార్షల్ ఎమ్. ఆస్గర్ ఖాన్ వెల్లడి చేశారు.

'డాన్' పత్రిక విశేషరిపోర్టు ఆయన పై విధంగా చెప్పారని ఆ పత్రిక నేడు ప్రకటించినది. పాకిస్తానుకు అమెరికా ఎన్ని జెట్ బాంబర్లు సరఫరా చేసేది ఎయిర్ మార్షల్ ఆస్గర్ ఖాన్ వెల్లడి చేయలేదని, అయితే పాకిస్తాన్ విమాన బలం అవసరాలకు చాలినన్ని బాంబర్ విమానాలు సరఫరా చేస్తుందని చెప్పారని 'డాన్' వివరించినది.

ఎయిర్ మార్షల్ ఆస్గర్ ఖాన్ ఇంకా ఇలా చెప్పారు: "బ్రిటన్‌వద్ద నుంచి భారతదేశం సేకరిస్తున్న కాన్‌బెర్రా జెట్ బాంబర్ల సమూహాలు అనుసరించగానే అమెరికన్ జెట్ బాంబర్లుకూడా నిర్మించడం జరిగినది. అమెరికా సరఫరాచేసే బాంబర్లు తేలిక అయినవి 800 మైళ్ల దూరం పోగలిగినవి. పాకిస్తాన్ అవసరాలకు సరిపోయేవి. తేలిక విమానాలు అయినా కాన్‌బెర్రా రకం విమానాలవలెనే ఆధునికమైన పాధనాలతో కూడినవి.

ఇకపై జెట్ విమానాలు నడపడంలో పాకిస్తాన్ విమాన పైలట్ ఆఫీసర్లకు శిక్షణ కలిగించే నిమిత్తం అమెరికన్ నిపుణులవర్గం పలసిన పరికరాలతో త్వరలోనే పాకిస్తానుకు రానున్నారు. ఈ బాంబరు విమానాలకు అవసరమైన మందు గుండు సరఫరాలను కూడా అమెరికాయే సరఫరా చేస్తుంది."

భారతన్యాయవాదుల సంఘం నిర్మాణం

న్యాయమహాసభ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 29. భారతన్యాయవాదుల సంఘం నిర్మించడానికి అఖిల భారత న్యాయమహాసభ నేడు నిశ్చయించినది. ఇందుకు భారత అటార్నీ జనరల్ శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్ అధ్యక్షుడుగా వ్యవస్థాపక సంఘాన్ని ఏర్పాటు చేసినది

నాలుగు రోజులపాటు ఇక్కడ జరిగిన న్యాయమహాసభ నేడు సమాప్తమైనది ఆఖరిరోజు సమావేశంలో ప్రసంగిస్తూ మహాసభ ఈ నిర్ణయం జరిపినందుకు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ హర్షం వెలిబుచ్చారు శ్రీ సేన్ ఇలా అన్నారు ఈ సమస్యను ప్రభుత్వం అత్యంతమైన శ్రద్ధతో పరిశీలిస్తున్నది. ఈ సందర్భంలో అ. భా. న్యాయవాదుల సంఘం, న్యాయసంఘం చేసిన సూచనలకు అనుగుణమైన చర్య జరపడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని ఆశిస్తున్నారు.

భారత న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేయడం చాలదు. న్యాయవాదుల శిక్షణకార్యాలు, సేవాభావం పెంపొందించడము, వారి ప్రవర్తన విషయంలో నిబంధనావళి రచించడం అత్యంత ప్రధానమైనవి."

భారత న్యాయవాదుల సంఘం ఏర్పడిన తరువాత వైతన్య బలిష్ఠమైన సంస్థగా పనిచేసేటట్లు చూడడానికి కృషి చేయమని నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కె. ఎమ్. మున్షీ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

న్యాయశాస్త్ర బోధనా విధానం సంస్కరించవలసిన అవసరం ఉన్నదని సూచిస్తూ, ఈ సందర్భంలో న్యాయ పరిషత్తు తగుచర్యలు జరపాలని కోరుతూ మహాసభ తీర్మానం ఆమోదించినది.

ప్రస్తుతానికి న్యాయశాస్త్రాన్ని ఇంగ్లీషులోనే బోధించాలని కూడా మహాసభ ప్రకటించినది.

ప్రపంచశాంతి రక్షణ

దేశాల అధినేతలకు పోప్ జాన్ విజ్ఞప్తి

వాటికన్ సిటీ, మార్చి 29 ప్రపంచ దేశాల అధినేతలు ఇండోరులతో సహకరించి ప్రపంచంలో శాంతి సుస్థిరంగా నెలకొనేటట్లు చేయాలని పోప్ జాన్ నేడు విజ్ఞప్తి చేశారు

సెయింట్ పీటర్స్ బసిలికాలో ఈస్టర్ పండుగ సందర్భంలో జరిగిన ప్రార్థన సమావేశంలో పోప్ జాన్ ఇలా అన్నారు "ప్రపంచ ప్రజల మనుగడకు ప్రధానంగా బాధ్యత వహించే దేశాల అధినేతలు ప్రపంచశాంతి రక్షణ కొరకు న్యాయబుద్ధితో ఒండొరులతో సహకరించడంద్వారా తమ విభేదాలు పరిష్కరించుకొనగలరని ఆశిస్తున్నాను."

చిత్తూరు సబ్‌జైలు నుంచి ఖైదీల పరారీ

చిత్తూరు, మార్చి 29: దొంగతనం నేరాలకు శిక్షలను అనుభవిస్తున్న నలుగురు ఖైదీలు చిత్తూరు సబ్‌జైలునుంచి మూడుగోడలకింద్రట తప్పించుకు పోయినారు. పోలీసులు అన్వేషణ జరుపుతున్నారు. (స్వ. వి)

ప్రత్యర్థుల ప్రశంసలు నైతం పొందిన నాయకుడు శ్రీ కళా

శ్రీ అల్లూరి జోహార్లు

హైదరాబాదు, మార్చి 30: రాజకీయాలలో శ్రీప్రవాదిగా పరిగణింపబడి, ప్రత్యర్థుల ప్రశంసల నందుకున్న నాయకుడుగా శ్రీ కళా వెంకటరావును అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు అభివర్ణించారు.

శ్రీ అల్లూరి నేడు ఒక ప్రకటనచేస్తూ ఇట్లా అన్నారు "మైసూరు రాష్ట్రంలో మూడు మాసాలన్న ఒక కన్నడ మంత్రి వుండగా శ్రీ కళా వెంకటరావుగారి ఆకస్మిక అకాల మరణవార్త విన్నాను నిశ్చేష్టుడ నయ్యాను నిర్ఘాంతపోయాను అంటే అతిశయోక్తి లేదు నాకు శ్రీ కళా వెంకటరావుగారితో మూడు దశాబ్దాల పరిచయం దేశం, రాష్ట్రం ఒక గొప్ప దేశభక్తుని ఇంతత్వరలో కోల్పోవలసి వస్తుందని ఎవరూ అనుకోలేదు. ఆంధ్రజాతి ఒక ప్రతిభావంతుడైన నాయకుని కోల్పోయింది. భారతదేశం ఒక సేనానాయకుని పోగొట్టుకుంది

"రాజకీయ రంగంలో కాలు పెట్టినది మొదలు ఆఖరు శ్వాస విడిచేటంతవరకు అచంచల నిష్ఠతోనూ, పట్టుదలతో, క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో, స్వార్థరహితంగా దేశానికీ, రాష్ట్రానికీ, కాంగ్రెసు సంస్థకీ సేవచేసిన సేవాతత్పరుడాయన త్యాగనిరతి, సేవాభావములతోపాటు ప్రతిభ, ప్రజ్ఞ వారి సొత్తులు, అంటే మూడా న్యాయమే. స్వాతంత్ర్య సమరంలో ప్రశంసాపాత్రవహించి నాయకులెవారనేది లోకవిదితమే"

"స్వరాష్ట్ర, విశాలాంధ్ర నిర్మాణ సాధనాయత్నంలో కళా వెంకటరావు పాత్రకలకు అవధికాదు. ఆయన జీవితంలో కొన్ని ఘనవిజయాలు సాధించారు జమీందారీవిధానపు రద్దు, రాజకీయ బాధితులకు సహాయపడు శాసనాల అమలు-భూసంస్కరణబిల్లును రూపొందించుట మొదలగునవి వారి ఘన విజయములు."

"రాజకీయాలలో అయన తీవ్రవాదిగా పరిగణింపబడ్డారు. రాజకీయ ప్రత్యర్థుల ప్రశంసలకూడా అందుకున్న నాయకుడు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిమంత్రివర్గానికిరత్వంకల్పించడంలోనూ, ఆయనకుకుచేదూబాదోడుగావుండి సర్వవిధాలాతోడ్పడిఆంధ్రయువకుల మన్ననలకు మరింత పాత్రులైనారు ఆంధ్రయువకులు శ్రీ కళావారి నుండి నేర్చుకొనవలసిన ముఖ్యాంశాలు—'దేశభక్తి, త్యాగనిరతి, దీక్ష, పట్టుదల, క్రమశిక్షణ, పేదిని ఆదరించుకొనుమనం శ్రీ కళా వెంకటరావుగారి ఆత్మకు శాంతి చేకూర్చగలం. వారి అకాల మరణంవలన దుఃఖసముద్రాన మునిగివున్న వారి పత్నీ, రాజేశ్వరమ్మగారికి, బంధుమిత్రులకు సానుభూతి తెలుపుకుంటున్నాను. అఖిల భారత కాంగ్రెసుసంస్థ తరపున కోహార్లు అర్పిస్తున్నాను"

పార్లమెంటు సభ్యుల సంతాపం

శ్రీ వెంకటరావుగారి మరణమునకు సంతాపం తెలుపుతూ సంతాపసందేశంపై ఈ క్రిందివారి సంతకాలు వున్నాయి.

సర్వశ్రీ బి. యస్. మూర్తి, అబీద్ అలీ, పాదర్ అలీఖాన్, గోపాలరెడ్డి, అనంతశయనం అయ్యంగార్, హరిశ్చంద్ర హెడా, మధుసూదనరావు, రామిరెడ్డి, సూర్యనారాయణ, హనుమంతరావు, ఉస్మాన్ అలీఖాన్, రామేశం, పడాలు, లక్ష్మీబాయి, పామిలాల్, రాజయ్య, సత్యనారాయణరాజు, కృష్ణారావు, తియమలరావు, నరసప్పరెడ్డి, బాలిరెడ్డి, అచ్చమాంబ, వేదకుమారి, బలరామకృష్ణయ్య, గంగాధరశివ, రామేశ్వరరావు, వినాయకరావు, శ్రీరంగారావు, కృష్ణా.

సందేశాలు పంపినవారిలో ఈ దిగువ ప్రముఖులుకూడా వున్నారు: గుర్ విజయా (విజయనగరం) రాజా తిరుకోయిలూరు రాజకోపాలన్ రామన్ని (మద్రాసు) బిల్డికార్ గిర్నాస్కర్ (నాసిక్) కృష్ణం రాజాబహదూర్ (తుని) రామకృష్ణంరాజు (న్యూఢిల్లీ నుండి) జనరలు శ్రీ పగేస్, ముకుందదాసుమలానీ. వి. వి. సుబ్రహ్మణ్యం (రిటిన్యూ బోర్డు సభ్యుడు) కె వరదాచారి (చిత్తూరు), కాశీనాథుని పూర్ణమల్లి కొర్లపాడు (మచిలీపట్నం), సికిందరాబాదు గారిసన్ కమాండింగ్ ఆఫీసరు శ్రీ జి. ఎస్. పాల్ వున్నారు

ముఖ్యమంత్రికి అనేక సంస్థలతరఫున కూడ సంతాపసందేశాలు అందాయి.

శ్రీకాకుళం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, శ్రీకాకుళంజిల్లా న్యాయవాదుల సంఘం కార్యదర్శి, జగ్గయ్యపేట పంచాయతీ, జగ్గయ్యపేట పట్టణ కాంగ్రెసు, మెదక్ పౌరుల తరఫున (శ్రీ సోమలింగం), ఆదోని జవుళివర్తక సంఘం, భీమవరం వాణిజ్యసంఘం, ఆర్. బి. శ్రీరామ్ అండ్ కంపెనీ (కోదూరు గనులు), హిందుస్థాన్ షిప్ యార్డ్ సిబ్బంది సంఘం (విశాఖపట్నం) ఫెర్రో అల్వీన్స్ కార్పొరేషన్ (కోదూరు), ఆంధ్రా బిస్ అండ్ స్టీల్ రిజిస్టర్డ్ స్టాక్ హోల్డర్ల సంఘం (విజయవాడ), కరింగోట పంచాయతి, ఆదోని పేరుకెగనూనె వర్తకులసంఘం రావుల హరిప్రసాదరావు పల్లాండ జవుళివర్తకుల సంఘం, జగత్యాలవర్తక సంఘం, జగత్యాల కాంగ్రెసుసంఘం, హైదరాబాదు అల్వీన్ మెటల్ వర్కర్సు యూనియన్, రిపబ్లికన్ పార్టీ (హైదరాబాదు), కె. వెంకటరావు (ఖమ్మం) హైదరాబాదు అల్ట్రా టెక్ సిమెంటు కార్మికసంఘం వున్నాయి.

మృత్యువు సవీపిస్తుందని వెంకట్రావుకు తెలుసా?

హైదరాబాదు మార్చి 30: మృత్యువు సమీపిస్తోందని తమకు తెలుసునేమో అని సందేహం కలుగచేసేటట్లు శ్రీ కళా వెంకటరావు ఈ మధ్య రెండు మూడు బహిరంగసభల్లో ప్రసంగించారు.

మార్చి 9 వ తేదీ పాయంత్రం వెంకట్రావుగారు స్థానిక ఛాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవసభకు అధ్యక్షత వహించారు. అప్పుడు వారు తమకు భగవంతుడు రిజిస్టర్డు నోటీసు ఇచ్చేశారన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నందే పదవకాశం తమకు, తన వంటివారికి లభించిందని ఈ తరం వారికి అటువంటి అవకాశం లభించదని, దేశాన్ని ముందుకు కొనిపోవడానికి వారు కృషిచేయవలసి వుంటుందనీ ఉద్బోధిస్తూ "మీరు అభ్యుదయ పథంలో సాగిపోతూవుంటే చూసి నేను నవ్వుతూ చచ్చిపోతాను" అన్నారు హుషారుగా అనుకోకుండా ఒకదినం దినపత్రికలన్నీ కన మరణం గురించి ప్రకటిస్తాయనికూడా వారు నవ్వుతూ అన్నారు

గతవారంలో సీతాఫలమండి ప్రాథమికపాఠశాలలో జరిగిన ఒక సభకు వెంకటరావుగారు అధ్యక్షత వహించారు. అప్పటికి వారికి 103 డిగ్రీల జ్వరంవుంది శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావుకి, డాక్టరు దివాకర్ల వెంకటావధానికి సన్మానం చేయడానికి ఏర్పడిన ఆ సభకువచ్చి, అగ్నిహోత్రస్వాధ్యాయం చేసి ఆస్వస్థతగా వుందనిచెప్పి వారు వెళ్లిపోయారు. బహుశా ఆ నాటి బహిరంగ సమావేశంవారు పాల్గొన్న తుది బహిరంగసమావేశం కావచ్చు.

ఆ సమావేశంలో వెంకటరావుగారు తిరిగి తమబోటివారి ఆసన్నమృతిని గురించి ప్రస్తావించారు వచ్చే వాలున అయిదు సంవత్సరాల్లో తమబోటి వారంతా వెళ్లిపోకతప్పదని వారు అన్నారు పిన్నలు పెకివస్తూవుంటే నవ్వుతూ కట్లు మూసేస్తామని మళ్లీ వారు అన్నారు.

వల్లి హారాయణమూర్తి (పామర్రు కోట). డా॥ కొ॥ రాము పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మురగడ వెంకటస్వామి నాయుడు, ఆదోని పురపాలక సంఘ ప్రతినిధి శ్రీ కె. ఎస్. మస్తాన్ గూడా హాజరైనారు.

మొన్నను జరుగవలసిన ఈ సమావేశము శ్రీ కళా వెంకటరావుగారి మృతికి సంతాపసూచకంగా వాయిదాపడింది. మొన్న పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ ఎన్. సి. సుబ్బారెడ్డి అస్వస్థతవల్ల సమావేశమై, గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్యసమరయోధుడు, రాజకీయ చతురుడు అయిన శ్రీ కళా వెంకటరావు మృతికి సంతాపాన్ని వెల్లడిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు శ్రీ వెంకటరావుగారి బహుముఖ ప్రజ్ఞను గుణగణాలుగూర్చి గుంటూరు పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ పడింపల్లి వరసింహారావు, బాపట్ల పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి, నెల్లూరు పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ ఆనం చెంచు సుబ్బారెడ్డి మాట్లాడారు.

ఇవాళ సంఘం తిరిగి సమావేశమై నప్పుడు శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, స్థానిక పరిపాలనాసంస్థల పురపాలక అధ్యక్షులకు, ప్రత్యేక ఆహ్వానం పై వచ్చిన జంటనగరాల పురపాలక అధ్యక్షులు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్, అన్నే నారాయణస్వామి గారలకు స్వాగత మిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు.

"ఈ ఏడాది పురపాలక సంఘాలకు అధికముగా అప్పులు, విరాళాలు, ఈ మధ్యనే ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ఆమొత్తాలు ఇటీవలే అందాయి. వాస్తవముగా ఇప్పుడు పదవుల్లో ఉన్నవారిహయాము మూడేళ్ళూ ఈలాన్‌తో తీరిపోతుంది. అందువల్ల ఈకొద్దివ్యవధిలో ఈమొత్తాలను వ్యయం చేయడం సాధ్యంగాదు ఈవిధంగా కొన్ని మంచిపనులు చేసే సాధనకాలము మూడేళ్లు అనుభవం గడించినవారికి ఇస్తే బాగుంటుంది. ఈ సారికూడా ఈ పదవులకు మేము అంటిపెట్టుకుని వుండాలని అనుకుంటున్నామని భావించనవసరం లేదు. నామటుకు నేను 1956 నుంచి సేవ చేస్తున్నాను. పురపాలకసంఘ అధ్యక్ష పదవినుంచి విశ్రాంతి పుచ్చుకోవాలని వున్నది ప్రభుత్వమువారు పురపాలకసంఘాలకు సంబంధించిన, ఆంధ్ర తెలంగాణా చట్టాలను విలీనంచేస్తూ త్వరలోనే ఒక చట్టం చేస్తాము అంటున్నారు. అది ఎంత త్వరలో జరిగితే అంత మంచిది"

"ఈబిల్లు మూడు నెలల్లో చట్టము అయితే మరీమంచిది. ఈచట్టము అయ్యే పర్యంతంగాని, లేదా వచ్చే ఏప్రిల్ వరకు అంటే సుమారు ఒకఏడాది పొడిగించమని కోరుతున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రివద్దకు, ఆర్థిక మంత్రివద్దకు, స్థానిక స్వపరిపాలన మంత్రివద్దకు, మనమంతా రాయబారము వెళ్లాలని అనుకుంటున్నాము.

'అదీగాక స్థానిక పరిపాలనాశాఖ నిర్వహించిన మంత్రి కొంచెము అనుభవము గడించేసరికి ఆ శాఖపై అగ్రగణ్యుడు ఆయనకు పోతోంది. శ్రీ తిమ్మారెడ్డి అనుభవం గడించేసరికి ఆయనకు ఆపదవి పోయింది తిరువాళ్ల డా. ఎ. వి. నాగేశ్వరరావుగారికి ఈ శాఖ వచ్చింది. వారు (లెఫ్టిస్ట్) అతివాద భావాలు కలవారు. మంచి అనుభవము గలవారు మంత్రి ఆయ్యాక మితవాది (రైటిస్ట్) అయ్యారు. ఇప్పుడు శ్రీ సంజీవయ్యగారికి మనమీద హక్కు భూతి ఉంది అయితే ఈ విషయంలో ఆయన హెచ్చు కృషిచేస్తే మళ్ళీ శాఖ మారుతుంది మౌఅని నా అనుమానము! ఏది ఏమైనా మంత్రి ఇదివరలో మనకు హామీ ఇచ్చినట్లు పురపాలకసంఘ అధికారాలు, హక్కులుగూర్చి, ఇతర విషయాలను గూర్చి, బిలీసీకరణ బిల్లు ముసాయిదా ప్రకటించాక మనకు అవకాశం ఇస్తే మన అనుభవాన్ని బట్టి సలహాలు ఇవ్వగలం పురపాలక సంఘాలలో ఆరోగ్య సిబ్బందిపై అజ్మాయిషీ స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ కు ఇవ్వాలి. లేకపోతే కృషికరముగా పనులు జరగవు. ఆయన కార్యాలయములోనే ప్రజారోగ్యశాఖ అదివరకు డైరక్టరును ఆరోగ్య విషయాల సంప్రదింపులకు ఒక సూపరింటెండింగ్ ఇంజనీరును ఇంజనీరింగ్ విషయాల సంప్రదింపులకు ఉంచాలి. అందువల్ల అలస్యములు తగ్గగలవు"

పురపాలక సంఘాల పదవీకాలం మరో ఏడు పొడిగించాలి

అధ్యక్షుల మండలి సమావేశంలో ప్రభుత్వానికి శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 30: ఆంధ్రజిల్లాలలోని పురపాలకసంఘ అధ్యక్షుల పదవీకాలాన్ని, ఆంధ్ర తెలంగాణ పురపాలకసంఘాల సమన్వయచట్టము అయ్యేవరకూ పొడిగించాలని, ఇప్పటివారి పదవీకాలాన్ని సుమారు ఏడాదివరకూ పెంచాలనీ, ఆ విధంగా చేస్తే ఈ యేడాది నగరాభివృద్ధి ప్రణాళికలక్రింద ద్వితీయ పంచవర్షప్రణాళికల్లో ప్రభుత్వం ఇచ్చిన అప్పులు, ఋణాలు సద్వినియోగముచేసే అవకాశం ఉంటుందనీ ఆంధ్ర పురపాలక అధ్యక్షుల మండలి అధ్యక్షుడు శ్రీ ఆనం చెంచుసుబ్బారెడ్డి ఇవాళ ప్రభుత్వానికి విన్నవించారు.

ఈ ఉదయం హైదరాబాదు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పురపాలక సంఘాల అధ్యక్షుల సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సుబ్బారెడ్డి, పురపాలక సంఘాల పరిపాలన పాఠశాలగా జరిగి ప్రజలకు హెచ్చు ప్రయోజనాలు కలగడానికి ఉద్యోగులలో సమాకార, పాధనకు కొన్ని మార్పులు చేశారు.

స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ పురపాలక సంఘాల ఆదాయం వృద్ధిచేసుకొని ప్రజలకు ఇతోధికంగా మేళ్లు జరిగేట్లు చూడాలని కోరారు.

త్వరలోనే ఆంధ్ర తెలంగాణా పురపాలక సంఘాల సమన్వయ చట్టము రానున్నదనీ, (ఈ సంఘమువారు తమ అనుభవాన్ని పురస్కరించుకొని తగు సూచనలు చేయగలరని ఆశిస్తున్నానని మంత్రి అన్నారు.

సమావేశానికి ఈ క్రింది పురపాలక సంఘాధ్యక్షులు హాజరైనారు:

డా॥ బంధ్యాల దక్షిణామూర్తి (విజయవాడ), కొల్లపర్తి నరసింహారావు (బందరు), రామరాజు వెంకటరావు (ఏలూరు), ఎ అప్పన్నదొర (విజయనగరం), ఆర్. సుబ్బయ్య (ఆదోని), డి. భోగలింగం (అనకాపల్లి), మహమ్మద్ రహంతుల్లా (కడప), మేడా సుబ్బయ్య చెట్టి (అనంతపురం), ఎ జాగభూషణం (నంద్యాల), ఎస్. కె. రామయ్య (ఒంగోలు), కె. హనుమంతరావు (పాలకొల్లు), వై. హనుమేశ్వరరావు (గుంతకల్లు) పి. పి. గాడ సూర్యనారాయణ (శ్రీకాకుళం), కృష్ణయ్య చెట్టి (హిందూపురం), కె. నాగభూషణం (భీమవరం), కె. వెంకటరత్నం (అమలాపురం), ఎస్. రాధాకృష్ణమూర్తి (బాపట్ల), కె. సూర్యనారాయణ (భీమునిపట్నం), పి. సిద్దయ్య నాయుడు (గూడూరు), కుప్పన రామారావు (పెద్దాపురం) పి. ఎర్రయ్యరెడ్డి (ప్రొద్దుటూరు) పి. రంగారెడ్డి (తాడిపత్రి) గొల్లపూడి విజయరామయ్య (రేపల్లె) ఎ. గంగయ్య (బొబ్బిలి), ఉండ్రు యానియన్, రిపబ్లికన్ పార్టీ (హైదరాబాదు), కె. వెంకటరావు (ఖమ్మం) హైదరాబాదు అల్ట్రా టెక్ సిమెంటు కార్మికసంఘం వున్నాయి.

పట్టణాలలో గృహనిర్మాణ పథకాల సంబంధము విషయంలో, పురపాలక సంఘాల పథకాలు ఆమోదించి పట్టణాభివృద్ధిశాఖకు పంపిస్తే ఏళ్లుగడచినా సమాధానమురాదు స్వయంగా వచ్చి విచారించినా కాగితాలే పత్రాలుండటం లేదు. అన్ని శాఖలలో వ్యవహారాలు చాలా మందంగా నడుస్తాయి అందులో ప్రస్తుతము స్థంభించిపోయినది అంటే అతిశయోక్తి లేదు ఈ సందర్భంలో ప్రజల కోరికకు కాగితాలు త్వరగా పరిష్కారం అయ్యేట్లు చూడాలని ప్రభుత్వానికి నా మనవి"

"స్థానికపరిపాలనకిబ్బందినికట్టడం ప్రభుత్వం మంజూరు పత్రాలు చాకా ఉంటే పనులు ఎప్పటికీ తెమలవు అధ్యక్షుడు సమావేశములో సభ్యులను పప్పించి, ఒక పథకాన్ని మంజూరు చేయించగలడు అన్న ధైర్యము ఉంటే కమిషనర్ పనులు మొదలు పూనుకొని చేయగలడు అప్పుడు పనులు తొందరగా పూర్తికాగలవు" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

తిరుత్తని ప్రాంత గ్రాంటు పాఠశాలలు

తిరుత్తని, మార్చి 26: తిరుత్తని తాలూకాలోని గ్రాంటు పాఠశాలలను ప్రభుత్వపరం చేసే సందర్భంలో జాతాపట్టం, కోనేటమ్మపేట, వెంకట్రావుపాళెం పాఠశాలల యజమాన్యులు ఇదివరకు తమ అంగీకారం తెలియజేయలేదట. ఈ మూడు పాఠశాలల యజమానుల

క్రీడారంగం

వెస్ట్ ఇండీస్ గెలిచే అవకాశం

హాల్ బౌలింగ్ ప్రతిభ: పాకిస్తాన్ 2వ ఇన్నింగ్సులో 2 వికెట్లకు 55

లాహోరు, మార్చి 29: ఇక్కడ సాగుతున్న మూడవ క్రికెట్ టెస్టులో మూడవరోజు నేడు ఆట ముగిసేవరకి వెస్ట్ ఇండీస్ జట్టు గెలుపొందే స్థితిలో ఉన్నారు.

పాకిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 209 పరుగులకు అవుటు అయ్యారు. ఇది వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు స్కోరుకన్న 260 పరుగులు తక్కువ. కనుక తిరిగి బాట్ చేయవలసి వచ్చినది. ఆట ముగిసే వేళకు పాకిస్తాన్ జట్టు రెండు వికెట్ల నష్టానికి 55 పరుగులు చేశారు.

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సులో తకార్ హుసన్ (41), ఇంతియాజ్ అహ్మద్ (40), విజాద్ భట్ (47 నాట్ అవుటు) చాలా సమర్థంగా బాట్ చేశారు. వెస్ట్ ఇండీస్ బౌలర్లలో హాల్ 82 పరుగులకు 5 వికెట్లు తీసుకొన్నారు. హాల్ వరుసగా మూడు వికెట్లు తీసుకొని హ్యాట్ ట్రిక్ సాధించాడు.

స్కోరు వివరాలు: వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు - 469 (కన్హాయ్ 217, సోబర్స్ 72, హాలమన్ 56)

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు - ఇంతియాజ్ అహ్మద్ (రన్ అవుటు) 40, కమాల్ అహ్మద్ 27, తకార్ హుసన్ 41, హనీఫ్ 14, మహబూద్దిన్ 1, విజాద్ భట్ (నాట్ అవుటు) 47, కబీర్ మహమ్మద్ (రన్ అవుటు) 11, ముస్తాక్ మహమ్మద్ 14, ఫజల్ మహమ్మద్ 0, కసీముల్ ఘని 0, మహమ్మద్ హుస్సేన్ 0, ఎక్స్ట్రా 14. మొత్తం 209.

బౌలింగ్ వివరాలు:

హాల్	24-2-87-5
అట్కిన్సన్	14-2-1-40-1
సోబర్స్	22-9-41-0
స్మిత్	7-3-11-1
గిబ్స్	12-5-16-1

పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్సు—విజాద్ భట్ 2, ఇంతియాజ్ అహ్మద్ 1, కమాల్ అహ్మద్ (నాట్ అవుటు) 18, తకార్ హుసన్ (నాట్ అవుటు) 16. ఎక్స్ట్రా 8. మొత్తం 2 వికెట్లకు 55.

చతురంగం

నాలుగవ ఆంధ్రరాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలు

విజయవాడ, మార్చి 26: ఆంధ్ర రాష్ట్ర చతురంగం సంఘం కార్యవర్గం నేడు ఇక్కడ శ్రీ కె. జానకీరామణ రావు అధ్యక్షతన సమావేశమై, విజయవాడలో మే 4 వ తేదినుంచి నాలుగవ ఆంధ్రరాష్ట్ర చతురంగం ఛాంపియన్‌షిప్ టూర్నమెంటు నిర్వహించవలానికి నిశ్చయించినది.

ప్రథమ ఆంధ్రరాష్ట్ర విద్యార్థుల చతురంగం ఛాంపియన్‌షిప్ పోటీలు విజయవాడలో మే 1 వ తేదినుంచి నిర్వహించవలానికి కూడా కార్యవర్గం నిశ్చయించినదని కార్యదర్శి శ్రీ వి. జి. కృష్ణమూర్తి తెలియపరచుతున్నారు.

ప్రవేశ రుసుము విద్యార్థుల పోటీకి రూపాయలు, రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలకు 15 రూపాయలు. పాల్గొనదలచిన గోరువారు తమ దరఖాస్తులను రాష్ట్ర సంఘ కార్యదర్శికి (గాంధీ నగరం, విజయవాడ-2) ఏప్రిల్ 25 వ తేదీలోగా పంపవలసి ఉన్నది.

ఈ రెండు టూర్నమెంట్లను కూడా విజయవాడ చతురంగం సంఘం నిర్వహిస్తుంది.

రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి భారత జాతీయ ఛాంపియన్ శ్రీ రామదాస్ గుప్త, మద్రాసు ఛాంపియన్ శ్రీ ఎస్. అరన్, హైదరాబాదు ఛాంపియన్ శ్రీ మహమ్మద్ హుసన్‌లను ఆహ్వానించడానికి కార్యవర్గం నిశ్చయించినది.

విద్యార్థుల పోటీలలో 25 సంవత్సరాల లోపువారు కలిగిన జట్టు మాత్రమే పాల్గొనవచ్చు. ఈ పోటీలలో మొదటి మూడుస్థానాలు ఆక్రమించేవారిని మే 27 వ తేదినుంచి మద్రాసులో జరిగే అఖిలభారత విద్యార్థుల పోటీలలో పాల్గొనవానికి పంపుతారు.

టేబుల్ టెన్నిస్ ప్రపంచ పోటీలలో

భారత జట్టు ఓటమి

కార్డిఫ్, మార్చి 29. ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ వెట్టింగ్ కప్ పురుషుల పోటీలలో నేడు జపాన్ జట్టు 5-1 స్కోరుతో భారతదేశాన్ని ఓడించారు. భారతజట్టు 5-1 స్కోరుతో తూర్పు జర్మనీని ఓడించారు. భారతజట్టు ఇంతవరకు మూడు పోటీలలో గెలుపొందారు. ఒక పోటీలో వీగిపోయారు.

నేటి పోటీ ఫలితాలు ఇవి:

జపాన్ జట్టు 5-1 స్కోరుతో భారతదేశాన్ని ఓడించారు: జి. ఆర్. దివాన్ (భారతదేశం) 21-15, 7-21, 21-17 స్కోరుతో ఎస్. సరితా (జపాన్)ను; ఎస్ సరితా 21-11, 21-17 స్కోరుతో తాకర్పాను; ఒగిమూరా 21-9, 21-8 స్కోరుతో పోరాను, 21-15, 21-14 స్కోరుతో దివాన్‌ను; టి మురకామి 22-20, 21-16 స్కోరుతో తాకర్పాను; 21-13, 21-18 స్కోరుతో పోరాను ఓడించారు.

భారతజట్టు 5-1 స్కోరుతో తూర్పు జర్మనీని ఓడించారు దివాన్ 21-14, 21-19 స్కోరుతో హాన్. టేగర్‌ను, హాన్. స్మీడర్ 21-8, 21-16 స్కోరుతో దివాన్‌ను; కె నాగరాజ్ 19-21, 21-19, 21-15 స్కోరుతో స్మీడర్‌ను, 21-18, 21-12 స్కోరుతో హాప్స్‌మన్‌ను, తాకర్పా 18-21, 21-15, 21-18 స్కోరుతో హాప్స్‌మన్‌ను; 21-11, 21-18 స్కోరుతో టేగర్‌ను ఓడించారు.

తతిమ్మా పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి:

స్వైథ్లింగ్ కప్

గ్రూప్ ఎ: అమెరికా (5-0) నార్వేను; స్విట్జర్లాండు (5-0) నైజీరియాను; హంగేరి (5-1) పోలెండును; బ్రాజిల్ (5-4) రుమేనియాను, పోలెండు (5-1) స్విట్జర్లాండును; హంగేరి (5-0) నార్వేను, హంగేరి (5-0) బ్రాజిల్‌ను ఓడించినవి.

గ్రూప్ బి: చైనా (5-0) బెల్జియంను; స్వీడెన్ (5-0) జమైకాను; ఈజిప్టు (5-3) ఆస్ట్రేలియాను; బెల్జియం (5-4) పోర్చుగల్‌ను; స్వీడెన్ (5-1) జర్మనీని; ఫ్రాన్స్ (5-0) మాల్టాను, జర్మనీ (5-0) బెల్జియంను, చైనా (5-0) జమైకాను; స్వీడెన్ (5-0) ఈజిప్టును ఓడించినవి.

గ్రూప్ సి: జపాన్ (5-0) ఆస్ట్రియాను; ఆస్ట్రియా (5-0) కెనడాను, తూర్పు జర్మనీ (5-1) లక్సెంబర్గ్‌ను; జపాన్ (5-0) పోలెండును; పోలెండ్ (5-0) ఇటలీని; డెన్మార్క్ (5-2) ఇటలీని; యుగోస్లావియా (5-0) ఇటలీని; యుగోస్లావియా (5-0) పోలెండును; భారతదేశం (5-1) తూర్పు జర్మనీని; ఆస్ట్రియా (5-0) పోలెండును; కెనడా (5-3) లక్సెంబర్గును ఓడించినవి.

గ్రూప్ డి: చెకోస్లావాకియా (5-0) గ్రీసును; ఇరాన్ (5-0) స్పెయిన్‌ను; ఫ్రాన్స్ (5-2) బెల్జియంను; నియత్ నాం (5-0) ఇరాన్‌ను; చెకోస్లావాకియా (5-1) ఫ్రాన్స్‌ను, ఫ్రాన్స్ (5-4) స్పెయిన్‌ను; ఇంగ్లండు (5-0) బెల్జియంను; ఇంగ్లండు (5-0) స్పెయిన్‌ను; పర్షియా (5-0) మాల్టాను; చెకోస్లావాకియా (5-0) లెబనాన్‌ను ఓడించినవి.

కార్బిలన్ కప్

కార్బిలన్ కప్ స్త్రీలపోటీల ఫలితాలు ఇలా ఉన్నవి: గ్రూప్ ఎ: చైనా (8-0) స్విట్జర్లాండును; స్వీడెన్ (8-2) డెన్మార్క్‌ను; తూర్పు జర్మనీ (8-0) హాలెండును; చైనా (8-0) హాలెండును; ఇంగ్లండు (8-1) స్వీడెన్‌ను; ఇంగ్లండు (8-0) డెన్మార్క్‌ను; హాలెండు (8-0) అమెరికాను ఓడించినవి.

గ్రూప్ బి: రుమేనియా (8-0) హాలెండును, కొరియా (8-0) గ్రీసును, రుమేనియా (8-0) బెల్జియంను; చెల్సు (8-0) నార్వేను, కొరియా (8-0) నార్వేను, రుమేనియా (8-0) నార్వేను; చెకోస్లావాకియా (8-0) బెల్జియంను ఓడించినవి.

గ్రూప్ సి: బెల్జియం (8-1) ఆస్ట్రియాను; జపాన్ (8-0) బెల్జియంను; జర్మనీ (8-0) కెనడాను; హంగేరి (8-0) ఫ్రాన్స్‌ను; స్విట్జర్లాండు (8-0) ఇటలీని; ఫ్రాన్స్ (8-0) బెల్జియంను; హంగేరి (8-0) కెనడాను, ఫ్రాన్స్ (8-0) ఆస్ట్రియాను; జర్మనీ (8-0) స్విట్జర్లాండును; బెల్జియం (8-0) ఇటలీని ఓడించినవి.

లూసిటానియన్స్ గెలుపు

బొంబాయి, మార్చి 29 బొంబాయి గోల్డ్‌కప్ హాకీ టూర్నమెంటులో నేడు లూసిటానియన్స్ స్పోర్ట్సు క్లబ్ జట్టు ఒక్క గోలుతో బెల్గాం లక్కీ స్టార్ స్పోర్ట్సు క్లబ్‌ను ఓడించి మూడవ రౌండు చేరుకొన్నారు. లూసిటానియన్స్ తరపున లెఫ్టిన్ వాల్టర్ గోలు చేశారు.

హైదరాబాదులో మార్చి 25 వ జరిగిన హోలీ ఉత్సవాలలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు దంపతులు శ్రీ భీమసేన్ నచార్, శ్రీమతి లలితా నచార్, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నప్పటి దృశ్యం

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, మద్రాసు బీచ్‌లో గ్రాండ్సు వద్ద ఏర్పాటుచేసిన రెడ్‌క్రాస్ శతవార్షిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. ఉపరాష్ట్రపతి, ప్రారంభోపన్యాసం చేస్తున్న దృశ్యం.

దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ పేమూరి ఆంజనేయశర్మ మొన్న ఖమ్మం పట్టణం వచ్చినప్పుడు జిల్లా హిందీ ప్రచార సంఘం పక్షాన వారికి సన్మానం జరిగింది. నుండు నిల్చున్నవారు:—(ఎడమ నుండి కుడికి) శ్రీ పి. వి. రమణయ్య, శ్రీ రాఘవేంద్రరావు, శ్రీ ఆంజనేయశర్మ, శ్రీ గెల్లా శేషరావు, హీరాలాల్ మోరియా, సుబ్రహ్మణ్యం, వీరబల్లి నరసింహారావు.

నరసాపురం నాటకకళాపరిషత్తులో రవీంద్రకళాకేంద్రంవారు ప్రదర్శించిన "లాస్టుట్టు" నాటికలో "పైంటిస్టు"గా నటించి, ఉత్తమనటుడి బహుమతి పొందిన శ్రీ మల్లాది సూర్యనారాయణ

కూరగాయల వర్తకుల హర్తాళ్

అయిదవ రోజు పరిస్థితి

మద్రాసు, మార్చి 29: ఈ నెల 25 వ ప్రారంభమైన కూరగాయల వర్తకుల హర్తాళ్ అయిదవరోజు ఇవ్వాళ కూడ కొత్వాల్ బజారు కార్పొరేషన్ స్కూల అంగడి మూసివేసి వున్నాయి.

అయితే నగరంలో అక్కడక్కడ దుకాణాలను తెరచిహూరలను అమ్ముతున్నారు గానిధరలు మాత్రంమూలు కంటె ఎక్కువగా వున్నాయి.

కూరగాయల వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్ సూర్యనారాయణ విక్రయం పన్ను క్రిందికి వచ్చేవారిని మాత్రమే హర్తాళ్ చేయగోరినట్లూ, ఇళ్ళంబడి తిరిగి అమ్ముకునే వారు యథేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చని చెప్పారు. జనాన్ని, ఉత్పత్తిదారను ఇబ్బందిపెట్టటం సంఘం ఉద్దేశంకాదని కూడా చెప్పారు.

పచ్చి సరకులను విక్రయం పన్ను నుండి మినహాయించాలని కోరుతూ సహకార విక్రయసంఘం ఏర్పాటు పానుకలుమర్యాద పనికాదని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

ఈనమస్యాపరిష్కారమునకు ముఖ్యమంత్రినికలవనుకు నేందుకు సుముఖంగా వున్నట్లు కార్యాచరణ సంఘంనభ్యులు ప్రియతులు టి కృష్ణస్వామినాయుడు వి. పి. తంగవేలు మొదలియార్, ఎస్ సూర్యనారాయణ, యం ఆర్ అరుణాచలం సూచించారు

ప్రభుత్వంనుండి సుముఖంగా సమాధానం వచ్చేవరకు హర్తాళ్‌ను కొనసాగించాలని కార్యాచరణ సంఘం కార్యదర్శి సమావేశమై నిశ్చయించారు.

అస్సాం సరిహద్దున పాకిస్తాన్ కాల్పులు

ఇద్దరికి గాయాలు

కరీంగంజ్ (అస్సాం) మార్చి 29: కాచారుపుండ్, మెయిహాపుర్ ప్రాంతాలలోని మన గ్రామాలపై పాకిస్తాన్ సైన్యాలు ఇవాళకూడా మరఫిరంగులతో కాల్పులు సాగించాయి. కాల్పుల విరమణ సంధిని ఉల్లంఘించి ఇట్లా కాల్పులు సాగిస్తుండటం ఇది ఎనిమిదవ రోజు.

అంతేకాక ఎవరికీ ప్రాణనష్టం లేదు ఇద్దరు మాత్రం గాయపడ్డారు. మార్చి 25 వ తారీఖు నేటల కొంత భారత భూభాగాన్ని ఆక్రమించినందుకు, కచార్ డిప్యూటీ హైకమీషనర్, సిల్చార్‌లోని డిప్యూటీ హైకమీషనర్‌కు తీవ్రమైన అభ్యంతరం తెలియజేశారు

రష్యా బ్రిటన్ల సాంస్కృతిక సంధి

మాస్కో, మార్చి 28: సోవియట్ రష్యా, బ్రిటన్‌లు, సాంస్కృతిక వ్యవహారాలకు, శాంతికత సహకారానికి సంబంధించి ఒడంబడిక కుదుర్చుకున్నాయని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

మోరీలో టెలిఫోన్ సౌకర్యం

మోరీ, మార్చి 26: తపాలా కార్యాలయంలో ఈ నెల 25 నుంచి టెలిఫోన్ ఏర్పాటు అయినది. శ్రీ జాన వీరభద్రరావు ప్రారంభోత్సవంచేశారు. (స్వ. వి.)

దేశంలో రబ్బరు ఉత్పత్తి నూటికి 60 వంతులు అభివృద్ధి

పాలీనా రు 20 వేల కృత్రిమ రబ్బరు తయారీకి ఫ్యాక్టరీ నెలకొల్పే ఆలోచన

న్యూఢిల్లీ, మార్చి 29: క్రితం పది సంవత్సరాలలోనూ సహజంగాలభించే రబ్బరు ఉత్పత్తి నూటికి 60 వంతులు పెరిగింది.

1948లో ఉత్పత్తి 15422 టన్నులు 1958 లో ఉత్పత్తి 24348 టన్నులు.

మరిరబ్బరు వినియోగంకూడా పెరిగింది. 1948 లో ఇలా వినియోగమైన రబ్బరు 19719 టన్నులు. 58 లో ఇది 34755 కి చేరి ఉంది.

దేశంలో రబ్బరుతో 120 రకాల వస్తువులు తయారవుతున్నాయి రబ్బరు సరకుల విక్రయం లో దేశం ఇప్పుడు స్వయంపోషకంగా ఉంది

పరిశ్రమలకు కావలసిన మేరకు రబ్బరును- దేశంలో లభించేదానికి తోడు- విదేశాలనుంచి సహజమైన రబ్బరును, కృత్రిమ రబ్బరును దిగుమతిచేసుకోవడం జరుగుతోంది.

1958 లో 11878 టన్నులు మరిరబ్బరు, 8528 టన్నుల కృత్రిమరబ్బరు దిగుమతి అయింది

1958 సెప్టెంబరు నాటికి రబ్బరుతోటలు వేసిన భూమిని నీర్ణం 272575 ఎకరాలు.

దేశావసరాలకు సరిపోయినంత రబ్బరును త్వరలో ఉత్పత్తి చేసేటందుకు, 15 కోట్ల ఖర్చుతో కృత్రిమరబ్బరు ఉత్పత్తి ఫ్యాక్టరీ నెలకొల్పాలని ఆలోచన ఉంది ఈ ఫ్యాక్టరీలో పాలుకు 20 వేల టన్నుల రబ్బరు తయారవుతుంది. ఈ ఫ్యాక్టరీ నెలకొల్పే సందర్భంలో ఇక్కడి అవకాశాలు పరిశీలించేందుకు ఈ మధ్యనే అమెరికానుంచి కొందరు నిపుణులు వచ్చారు. వీరు తమ నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తారని తెలుస్తోంది.

భోపాల్‌లో కర్ఫ్యూ

రంగపంచమి సందర్భాన కొట్టాటల ఫలితం

భోపాల్, మార్చి 29: నేడు రంగపంచమి వసంతోత్సవం సందర్భంలో ఈ ఉత్సవం జరుపుకుంటున్న వారికి, మరో మతవర్గం వారికి కొట్లాట సంభవించడంతో సాయంత్రం 7 గంటలకు మొదలు తెల్లవారి 5 గంటల వరకూ నగరంలో కర్ఫ్యూ ఆజ్ఞలు జరిపారు.

ఇవాళటి కొట్లాటలలో 18 మంది గురు పోలీసులు, ఇద్దరు మేజిస్ట్రేట్లు సహా మొత్తం 40 మంది గాయపడ్డారు అని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. ఆర్. దీక్షిత్ విధానసభలో ప్రకటించారు.

పోలీసులు కాల్పువాయువు ప్రయోగించారు. ఇప్పటికి 82 మందిని అరెస్టు చేశారు. పోలీసులు లాఠీ ప్రయోగం చేశారన్న మాట అబద్ధం అని ఆయన అన్నారు. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నదని చెప్పారు.

కడలిలో విద్యార్థుల నాటక పోటీలు

రాజోలు, మార్చి 26: ఉన్నత పాఠశాలల విద్యార్థులలో నాటక కళను పెంపొందింప చేయడానికి కడలి గ్రామంలో శ్రీ కపోతేశ్వరస్వామి వారి కళ్యాణ సందర్భంలో ఈ నెల 24, 25 తేదీలలో ఈ తాలూకాలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల నాటక పోటీలు జరిగినవి.

రాజోలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన "పాటు పడకపోతే పాపాటు నున్న" అనే నాటకానికి ప్రథమ బహుమతి, మానేపల్లి విద్యార్థులు ప్రదర్శించిన హిందీ నాటకం "వారణాసి కా వ్యాపారి"కి ద్వితీయ బహుమతి వచ్చినవి. దేవస్థానం ధర్మాధికారి శ్రీ కాకిట్ట సూర్యనారాయణ రెండు రజత పాత్రలను ఉత్తమ నాటకాలకు బహూకరించారు. (స్వ. వి.)

హిందూపురంలో పశుసంపదవృద్ధి కేంద్రం

హిందూపురం, మార్చి 24. కాలూకాకచేరీవద్ద పశుగణాభివృద్ధి కేంద్రానికి పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. కృష్ణయ్య ప్రారంభోత్సవం చేశారు. పశుప్రదర్శనకు కొడికొండ మల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ జన్నదత్తి అధ్యక్షత వహించారు. కేంద్రం ఎర్పాటుచేసే కార్యక్రమాలకు కీలక గ్రామశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ లింగమిశ్రా వివరించారు. ఉత్తమజాతి పశువులను కొచ్చిన జారీకి బహుమతులను పశుసంపదశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. దేవదానం పంచిపెట్టారు. కాలూకా ఖాదీ సేవక సమితి సమావేశకర్త శ్రీ జి. ఎస్. సూర్యనారాయణ కాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. ఉగ్రారెడ్డి ప్రసంగించారు. శ్రీ నారాయణ రెడ్డి వందన సమర్పణ చేశారు.

జనతా ఎక్స్‌ప్రెస్ కొప్పూరులో ఆపడం సాధ్యంకాదు

కొప్పూరు, మార్చి 29: కొప్పూరు పురప్రముఖులు కొందరు నిన్న ఇచ్చట విజయవాడ రైల్వే డివిజన్ సూపరింటెండెంటు శ్రీ పి. కె. మాధవమీనన్‌ను కలుసుకొని కొప్పూరు స్టేషనులో 1-వ తారీఖునుండి మెయిలు, జనతాబండ్లను యథాతథంగా నిలుపుచేయవలసిన అవసరాన్ని వివరించారు

శ్రీ మీనన్ సావధానంగా విని కష్టమని సమాధానం చెప్పారు. (స్వ. వి.)

బందరు విద్యార్థుల శ్రమదానం

బందరు, మార్చి 26: బందరు నేషనల్ కాలేజి విద్యార్థులూ, అధ్యాపకులూ గూడూరు అభివృద్ధి కేంద్రంలోని ఆకుమర్రు గ్రామంలో ఈ నెల 23 నుంచీ శ్రమదాన శిబిరం ప్రారంభించి పెద్ద రోడ్డునుంచి గ్రామంలోకి మట్టిగోడ్లు వేశారు. ఆర్థిక విభాగం అధ్యాపకులతో సహా 30 మంది శ్రమదానం చేస్తున్నారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ శివకామయ్య రోజూ ఆ గ్రామానికి వెళ్ళి ఎంతపని జరిగినదీ తెలుసుకు వస్తున్నారు. 21 వ జరిగిన బహిరంగ సభలో శ్రీ శివకామయ్య ప్రసంగించారు. గ్రామాల అభివృద్ధి ప్రాముఖ్యాన్ని వివరించి ఈ పనిలో సహకరించి తలనిపెట్టిన గ్రామస్థులకు విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

మద్రాసులో టాక్సీల సమ్మె విరమణ

డ్రైవరును కొట్టిన సార్జంటు సస్పెండ్

మద్రాసు, మార్చి 30: టాక్సీలు, ఆటోరిక్షాలు మళ్లా ఇవ్వాళ నుండి యథాప్రకారం తిరుగుతున్నాయి తమిళనాడు టాక్సీ డ్రైవర్ల సంఘం, ఆటోరిక్షా డ్రైవర్ల సంఘం నిన్న రాత్రి సమావేశమై సమ్మెను విరమించాలని నిశ్చయించారు

రాయపేట పోలీసు స్టేషనుకు చెందిన సార్జంటు టాక్సీ డ్రైవరుపై చేయి చేసుకున్నాడని అసమ్మతిగా శనివారం సాయంత్రంనుండి టాక్సీలు, ఆటోరిక్షాల డ్రైవర్లు సమ్మెకు పూనుకున్నారు

టాక్సీ డ్రైవరును కొట్టాడంటున్న సార్జంటు రామకృష్ణన్‌పై విచారణ జరుపు నిశ్చయించి ఈలోగా ఆయనను పోలీసు కమిషనరు శస్పెండు చేశారు పోలీసు డిప్యూటీ కమిషనరు జరుపుతున్న విచారణ ఇంకో రెండురోజులు పట్టేటట్లు వుంది.

మొన్న పోలీసు స్టేషన్ దగ్గర జరిగిన సంఘటన సందర్భంలో 71 మందిని కస్టడీలోకి తీసుకున్నారు

టాక్సీ డ్రైవరు అబ్దుల్ రహీం ఇంకా జనరల్ ఆస్పత్రిలోనే వున్నాడు. అతనికి ఎక్స్‌రే తీశారు.

అరబ్ రిపబ్లిక్ ఇరాక్‌ల తగాదా

అరబ్‌లీగ్ మధ్యవర్తిత్వం జరపదా

కైరో, మార్చి 28: సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఇరాక్ మధ్య నెలకొనుతున్న తగాదాలో, అరబ్‌లీగ్ మధ్యవర్తిత్వం నెరపే అవకాశాలు సన్నగిల్లుతున్నట్లు ఇవాళ ఇక్కడి పరిశీలకులు చెబుతున్నారు.

అరబ్‌లీగ్ సమావేశం విషయంలో జాలుగు సభ్యరాజ్యాలను మాత్రమే లెబనాన్, సూడాన్, మొరాక్కో, సౌదీ అరేబియాలు-ఇంతవరకూ అధికారికంగా తమ నిర్ణయాన్ని వెల్లడించాయి. సమావేశం జరిగేట్లుగా ఉంటే, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఎజెండాలు హాజరుకావచ్చునని అనుకుంటున్నారు. ఐతే ఇరాక్ మాత్రం తన వైఖరి ఏమిటో ఇంకా బయటపెటలేదు.

జోర్డాన్, ట్యునీషియాలో తాము సమావేశంలోపాల్గొనబోమని చెప్పాయి. ఈ రెండింటికీ సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో ఇదివరకునుంచీ తగాదాలున్నాయి

ఈలోగా మార్చి 31 వ జరుగవలసిన అరబ్‌లీగ్ సమావేశం, మొరాక్కో కోర్కెపై ఏప్రిల్ 3 వ వాయిదా పడినట్లు కైరోనుంచి ప్రకటన వెలువడింది

అసలు ఈ తగాదాలో మధ్యవర్తిత్వం అవసరంలేనేలేదని, కైరోనుకతన ప్రచారాన్ని కట్టిపెడితే, ఈ తగాదా జానంతటికీ పరిష్కారమవుతుందని ఇరాక్ వర్గాలలో కొందరు అంటున్నారు.

కావలెను

ఆంధ్రలో రూ70+30శాతంమీదబాయితైన వయసు 18-40 మధ్య వయసు కాత కావాలి. దీపాలకు గిరుడు పొరం, రూబ్బరు పెట్టె బరీ పి పి బి కాప్పరెన్స, నారాయణగూడ, హైదరాబాద్ కరు 3/ యం ఓ వంపవలెను.

వందిగామ సహకార భూమి తనఖా బ్యాంకు, వందిగామ.

పై బ్యాంకులో కార్యదర్శి ఉద్యోగము ఖాళీయున్నది బి ఎ, బి కాం, బి.యస్ సి గాని లేక వీటికి సమానమైన మరే ఇతర డిగ్రీలుగాని వుండి కోఆపరేటివ్ ట్రేయనింగ్ పొందినవారుగాని, యీ క్రింది వారికి దరఖాస్తు 20-4-1959 నేదీలోగా పంపుకొనవలెను. జీతము మొదలగు వివరములు బ్యాంకు ఆఫీసులో తెలుసుకొనవచ్చును. బండి తిరుపతయ్య వందిగామ, కృష్ణాజిల్లా.

జామ్-బక్

పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

కాళ్లవాపులు ప్రమాదం, మధుమేహ, కాలినపుండ్లు విషగాయములు జామ్-బక్ గొప్ప దర్శ అయింట్ మెంటుతో త్వరలో మానును జామ్ బక్ దర్శంలోకి పోయి, గుణమిచ్చే వివరము దీనిలో అంతర్వాయిలు మానెలా లేవని గ్యారంటీ చేయబడినది.

దర్శ వ్యాధి నివారణకు, దర్శ సౌందర్యమునకు, ఒక్కటే జామ్ బక్ తగలగాలేని పొడర క్రీమును కొనిదాడండి

జామ్-బక్ మూలికా బామ్ మరియు ఔషధ క్రీమ్

ఇది మంచిది వ్యాపారి అందరివద్దను దొరకును. తి జి పర్‌పోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కొలంబో.

సోల్ ఏజెంట్లు దాదా & కంపెనీ, 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.

ప్రజల గిరాకీ తీర్చడానికి ఇప్పుడు ప్రవేశపెట్టుచున్నాము

ఎమ్ గ్రాండ్

జామా ఆయిల్

4 ఔన్సుల సీసాలలో

లాభకరమైన ధర

తలనొప్పి, దగ్గు, జలుబు మున్నగువాటికి

1910 నుంచి ప్రఖ్యాతిగాంచిన సిద్ధౌషధము

అన్ని చోట్ల దొరుకుతుంది

తయారుదారులు

అమర్‌చంద్ శోభాచంద్

95, సైదాపేట నాయక్ వీధి

పోస్టు బాక్సు 512, మద్రాసు-3.

రెండవ కూర్పు ఇప్పుడే ప్రచురింపబడినది

'పంచాయతీ పరిపాలనము'

రచయిత: కె. విశ్వనాథం, బి. యస్‌సి.,

(మాజీ జిల్లా పంచాయతీ ఆఫీసరు)

మద్రాసు గ్రామపంచాయితీ చట్టము (1950) లోని రూల్సులోని, గవర్నమెంటు ఉత్తర్వులలోని, పద్యాలరులలోని విషయములను పంచాయతీలకు ఉన్న అధికారములను వారియొక్క కర్తవ్యములను ఆదాయ మూలములను వివరించును, పంచాయతీలకు సంబంధించిన వివిధ కార్యములు చేయుటకు అవలంబించవలసిన విధానమును నిర్దేశించును, పంచాయతీ అధ్యక్షులకు, సదస్యులకును ఉపయోగించుటకిని వ్రాయబడిన పుస్తకము ఇంతేగాక పంచాయతీలకు ముఖ్యంగా కావలసినట్టి రూల్సులయొక్క, గవర్నమెంటు ఉత్తర్వులయొక్క, పద్యాలరులయొక్క సమాచారము పట్టీలు, ఫారములు మొదలైనవి పుస్తకమునందు ఇవ్వబడినవి.

పంచాయతీ అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు సభ్యులకు పంచాయతీపరిపాలన యందు పరిజ్ఞానమున్న ప్రతివారికి పంచాయతీలయందు వారి సమస్యలయందు వారి అభివృద్ధియందు ఆసక్తి గలిగినవారికి ఇదియొక మార్గదర్శకమైన ప్రమాణ గ్రంథం

శ్రీ॥ శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు, శాస్త్రిపంచాయతీ యూనియన్ మాజీఅధ్యక్షులు, పుస్తకము మొదటిభాగంగురించి యిలా వ్రాశారు:

"గ్రామ పంచాయతీ పరిపాలనా వ్యవహారములలో ఆరితేర నిచ్ఛగించు ప్రతిపంచాయతీదారు యీ గ్రంథమును అనుదినము పారాయణ చేసిన ధన్యుడగును."

డెమ్మి సైజు 716 పేజీలు, సూపర్ రాయల్ బైండింగ్, మూడు రంగుల సైజుతో గలిగిన పుస్తకము

వెల రూ. 12.75 (వి. పి. పి. ద్వారా రూ. 15/—)

ప్రతులకొరకు యీ అడ్రసుకు వ్రాయవలెను:

దుర్గా బుక్ డిపో

17 అంగప్పనాయక్ వీధి మద్రాసు-1.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S Radha Krishna, at the Andhra Patrika Press, 647 Thambu Chetty St., Madras 1. Editor S. Sambha Prasad.